# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 18, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


# శివోహం

## నేడు మహా శివరాత్రి

**వేములవాడ, ప్రభాతవార్త :** శివపురాణం ప్రకారం మహా శివరాత్రి రోజు శివుడు లింగాకారంగా ఉద్భవించాడని పేర్కొన్నారు. 12 శివరాత్రుల్లో మహా శివరాత్రి అత్యంత పవిత్రమైనదని భావిస్తారు. ఉపవాస దీక్షలు ఆచరించి జాగరణం చేస్తారు. శైవ క్షేత్రాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని కన్నులవిందుగా తిలకిస్తారు. విదేశాల్లో సైతం ఈ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.

- జాతరకు తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు
- శివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు
- రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులచే పట్టువస్త్రాల సమర్పణ
- బస్టాండ్ నుండి ఆలయం వరకు భక్తులకు ఉచిత బస్సులు

2 లో..



### సమస్యలపై అదనపు కలెక్టర్‌తో చర్చించిన

## ఎమ్మెల్యే, అధికారులు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సుందిళ్ల గ్రామస్థులు గోదావరిఖని కోల్‌మైన్స్ జిడికె 2, 2ఎ, జిడికె 5వ ఇంక్లయిన్ మైనింగ్ ఆపరేషన్స్ అడ్డుకున్న నేపథ్యంలో తిరిగి నిరాటకంగా కొనసాగేందుకై అడిషనల్ కలెక్టర్ లక్ష్మినారాయణను పెద్దపల్లి కలెక్టరేట్‌లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌లు కలిసి శుక్రవారం చర్చించారు. వారి వెంట సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ, ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, సుందిళ్ల సర్పంచ్ దాసరి లక్ష్మి రాయలింగు, ఎస్టేట్ మెనేజర్ బాలసుబ్రహ్మణ్యం, సర్వే అధికారి ప్రభాకర్, సాంబ శివ రావు, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి పాల్గొన్నారు.

### రెచ్చిపోతున్న మెడికల్

# మాఫియా

2 లో..



**జలగల్లా ప్రజల రక్తం పీలుస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు**

**- అడ్డగోలుగా దోపీడి - అడ్డుకోని అధికారులు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో – ప్రభాతవార్త: ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన ఆసుపత్రులు వారిని ఎన్నివిధాలుగా దోచుకోవాలో అన్నివిధాలుగా దోచుకుంటూ వారినుండి డబ్బును జలగల్లా పీల్చుకుంటూ దోపీడి చేస్తున్నా ప్రభుత్వ వైద్యాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలో వైద్యం పెద్దవ్యాపారంగా మారింది. ఇక్కడి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లితే వారిని ఆసుపత్రి యాజమాన్యం నిలువునా దోపిడీకి గురిచేస్తుంది. గర్భిణీ మహిళలు డెలివరీకి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లితే వారికి నార్మల్‌గా డెలివరీ అయ్యే అవకాశాలు ఉన్నను తప్పనిసరిగా ఆపరేషన్ చేసి డెలివరి చేస్తున్నా వారి వద్ద నుండి వేలల్లో డబ్బును గుంజుతున్నారు. అదేవిధంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళిలు అవసరం లేకున్నా వారికి అనేక రకాల టెస్టులు చేస్తే జేబులు గుళ్ల చేస్తున్నారు. అదేవిధంగా జిల్లాలో మెడికల్ మాఫియాగా ఏర్పాటై సిండికేట్‌గా మారి ప్రజలను దోచుకుంటున్నారు.





# శివోహం నేడే మహా శివరాత్రి

మొదటి పేజీ తరువాయి...

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో నేడు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉదయం 12 నుండి మూడు గంటల వరకు పట్టణ ప్రజలకు దర్శనానికి అనుమతిస్తారు. 3 గంటల 30 నిమిషాల నుండి 4 గంటల వరకు ఆలయ శుద్ది మంగళవాయిద్యాలు, 4 గంటల నుండి 4 గంటల 25 నిమిషాల వరకు ఆలయంలో సుప్రభాతసేవ తదనంతరం 4-25 నిమిషాల నుండి 6 గంటల వరకు ప్రాత:కాల పూజ తర్వాత అనువంశిక అర్చకులకు దర్శనానికి అనుమతిస్తారు. ఉదయం 7 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టువస్త్రాలు సమర్పిస్తారు. 8 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున 5 గురు మంత్రులచే పట్టు వస్త్రాలు అందించే కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం నాలుగు గంటలకు శివదీక్ష మాల ధారణ వేసుకున్న స్వాములకు దర్శనాలకు అనుమతిస్తారు. సాయంత్రం 6గంటల 5 నిమిషాలకు ఆలయంలోని కల్యాణ మండపంలో 365 మట్టి ప్రమిదలతో 11 మంది అర్చకులచే వైభవంగా మహాలింగార్చన గావిస్తారు. 11:35 నిమిషాలకు





లింగోద్భవ కాలం నందు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. తర్వాత భక్తులకు నిరంతర దర్శనాన్ని కల్పిస్తారు.

**భారీగా తరలివచ్చిన భక్తులు...:** మహాశివరాత్రి సందర్భంగా రాజరాజేశ్వర క్షేత్రానికి ఒకరోజు ముందే భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ గుడి చెరువు ప్రాంగణంలో చలువ పందిళ్ళు వేశారు. వసతి గదులను అందుబాటులో ఉంచారు. రాజన్న భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి.

**భక్తుల కోసం బస్టాండ్ నుండి ఆలయం వరకు ఉచిత బస్సులు...:** శ్రీరాజరాజేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి రాజన్న ఆలయం వరకు 14 ఉచిత బస్సులను బుధవారం ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రారంభించి గుడి వరకు బస్సులో ప్రయాణించారు. ప్రజల సౌకర్యార్థం పద్నాలుగు ఉచిత బస్సులను నిరంతరం అందుబాటులో ఉంచుతారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా బస్సులను అలంకరించారు. భక్తులు ఉచిత బస్సులను వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.





# రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతంలో ఈ తరహా దోపిడీలు మరీ ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడి ఆసుపత్రులకు వెళ్లి డాక్టర్‌ను కలువటానికి రూ.500 నుండి రూ. 750వరకు ఛార్జీ వేస్తున్నారు. డాక్టర్ వద్దకు వెళ్లిన పేషెంట్ తన సమస్యగురించి వివరించగా సంబంధంలేని అనేక టెస్టులు రాస్తు వాటిని చేయించుకోవాలని చెపుతూ వేలల్లో డబ్బులు గుంజుతున్నారు. అదేవిధంగా చిన్న జబ్బుకైన వేలల్లో మందులు రాయటంతో పేషెంట్‌తప్పని సరై అప్పులు చేసి మందులను కొనుగోలు చేయాల్సి వస్తుంది. పారిశ్రామిక ప్రాంతంలోని ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్న వారికి హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉండేవిధంగా ధరలను వేస్తూ పెషెంట్ల వద్ద నుండి డబ్బులను రక్తం పీల్చినట్లుగా పీలుస్తున్నారు. ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కూడ లేకున్నను వారి వద్ద నుండి వేలల్లో ఫీజులు వసూలుచేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఉండాల్సిన కనీస సౌకర్యాలు, పార్కింగ్, వెంటిలేషన్ లేకపోవటంతో ఈ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇరుకైన గదుల్లో పేషెంట్లను ఉంచటం మూలంగా వారికి కొత్త సమస్యలు తలెత్తుతునా న్నయి. కరోనా పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలను ఇష్టారీతితో దోచుకున్నారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో పేషెంట్లకు అవసరం లేని చికిత్సలు కూడ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఆసుపత్రులకు అనుబంధంగా ఉండే మెడికల్ షాపుల్లో అధిక ధరలకు మందులను విక్రయిస్తున్నారు. చాలా మెడికల్ దుకాణాలు ఇక్కడ నిబంధనలకు విరుద్దంగా నడుస్తునా న్నయి. వీటిపైన జిల్లా డ్రగ్ అధికారులకు అనేక సార్లు పలువురు ఫిర్యాదులు చేసినను వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైన పెద్దపల్లి జిల్లాలో జరుగుతున్న మెడికల్ మాఫియాపై జిల్లా, రాష్ట్ర స్థాయి వైద్యాధికారులు దృష్టిసారించి పూర్తి స్తాయిలో ప్రతి ప్రైవేట్ ఆసుపత్రిని సందర్శించి వాటినిర్వాహణ పైన విచారణ చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



## రోడ్డు ప్రమాదంలో బిఆర్ఎస్ నాయకుడు మృతి

- మృతుడు ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియా సభ్యుడు

**గోదావరిఖని- ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల టిఆర్ఎస్ - బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు బొమ్మగాని తిరుపతి (45) శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. కొత్తపల్లి గ్రామం నుండి క్రిష్ణ కారులో వేగంగా వస్తున్న కారు ఒక కల్వర్టును ఢీకొట్టి ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కారులో ముగ్గరు ప్రయాణం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మిగతా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా మృతుడు కుక్కలగూడూరు గ్రామానికి చెందిన వాసి, ఇతను బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన ఆర్ఎఫసిఎల్ జాబ్స్ మాఫియాలో తిరుపతి కూడా కొంత మంది దగ్గర డబ్బులు వసూలు చేశారు. హరీష్ ఆత్మహత్య కేసులో జైలుకు కూడా వెళ్లి బెయిల్‌పై వచ్చాడు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కళ్యాణమే.... వైభోగమే
## కన్నుల పండుగగా దుబ్బరాజన్న కళ్యాణం





**సారంగాపూర్,ప్రభాతవార్త :** దుబ్బ రాజన్న కళ్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం రమణీయంగా,వైభోవంగా ఆలయ అర్చకులు సాగర్,చంద్రశేఖర శర్మ,గోవర్ధన శర్మ నిర్వహించారు.జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ స్వామి వారికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు.ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో వేద బ్రాహ్మోత్తములచే,మాత్రోత్రోస్రరన మధ్య కళ్యాణాన్ని నిర్వహించారు.వేలాది మంది భక్తులు కళ్యాణాన్ని తిలకించారు.అన్ని ఏర్పాట్లు భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన అదనపు కలెక్టర్....** పెంబట్ల కోనాపూర్ గ్రామ దుబ్బ రాజేశ్వర స్వామిని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధికారులు,వారిక తీర్థ ప్రసాదాలు,స్వామి వారి చిత్రపటాన్ని,శేష వస్త్రాన్ని అందించి సన్మానించారు.ఈ వేడుకల్లో ఆలయ కార్యానిర్వాహణ అధికారి కోత్నా కాంతారెడ్డి,ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య,తహశీల్దార్ రవీంధర్,ఎంపిపి కోల జమున,శ్రీనివాస్,జెడ్పిటిసి సభ్యుడు మేడిపల్లి మనోహర్ రెడ్డి,సర్పంచులు రాజన్న,ఆకుల జమునరాజిరెడ్డి, రమేష్, రినోవేషన్ కమిటి సభ్యులు ఒడ్నాల జగన్, శేఖర్‌గౌడ్, రాకేష్, లక్ష్మీరాజం, కవిత నరేష్, శ్రీనివాస్, రమేష్, గోపాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ లాంటి నాయకుడు దేశానికి అవసరం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**వెల్గటూర్,ప్రభాతవార్త :** దేశానికి సిఎం కెసిఆర్ లాంటి సమర్ధుడైన నాయకుని అవసరం ఉందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.శుక్రవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సిఎం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం నుంచి నూతనంగా మంజూరైన 45 పెన్షన్ల మంజూరు పత్రాలను మంత్రి కొప్పుల ఈశ్వర్ లబ్దిదారులకు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిదేళ్ల కాలంలో సిఎం కేసిఆర్ సాధించిన ప్రగతి బండి సంజయ్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.తెలంగాణ రాకముందు రాష్ట్రంలో ప్రాజెక్టులు లేక బీడుభూములుగా మారి ప్రజలందరూ వలసలు వెళ్లే పరిస్థితి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో కోటి ఎకరాలకు నీరంది సస్యశ్యామలంగా మారింది.దేశంలో ఎక్కడాలేని విధంగా వృద్దాప్య,ఒంటరి మహిళా,వికలాంగుల,వితంతువు,గీతా కార్మిక పెన్షన్లు అందజేస్తున్నామన్నారు.ఇంత సంక్షేమం రాష్ట్రంలో జరుగుతుంటే కళ్లులేని కబోదిలా బండి సంజయ్ కెసిఆర్‌ను ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైంది కాదని అన్నారు.ఈ ఎనిమిదేళ్ల కాలంలో బిజెపి ప్రభుత్వం చేసిన ప్రగతి ఎంతని మంత్రి కొప్పుల ప్రశ్నించారు.అంతకుముందు వెల్గటూర్,ఎండపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి,జెడ్పిటిసి బి.సుధారాణి,గూడ రాంరెడ్డి,పార్టీ మండల శాఖ అధ్యక్షులు చల్లూరి రామచంద్రంగౌడ్,సింహాచలం జగన్,జూపాక కుమార్,ఎండి రియాజ్,ముస్కు దేవేంధర్‌రెడ్డి,కునమల్ల లింగయ్య,గుండా జగదీష్,రంగు తిరుపతి,ఎంపిడివో సంజీవరావు,తదితరులు పాల్గొన్నారు.



# ఓదెల మల్లన్న సన్నిధిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో కేసీఆర్ 59వ జన్మదిన వేడుకలు సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు స్వామివారిని దర్శించుకుని కేసీఆర్ పేరున అర్చన చేయించి అభిషేకం చేశారు. సిఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..... మన తెలంగాణ ఉద్యమ నేత సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో జరుపుకుని అలాగే ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆశీస్సులు ఉండాలని వారి పేరునా అర్చన చేయించి వారు



ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీచేశామన్నారు. మా టిఆర్ఎస్ నాయకులు నాయకుల శ్రేణుల అందరి ఆకాంక్ష నెరవేరాలని బిఆర్ఎస్ శ్రేణులమంతా స్వామివారికి అర్చన అభిషేకం చేయించి స్వామివారికి మొక్కులు సమర్పించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు ఆకుల మహేందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, గౌడ సంఘం జిల్లా నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, ధర్మకర్తలు డాక్టర్ సతీష్, ఆరెల్లి మొండయ్య, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మూడెత్తుల శ్రీనివాస్, కర్రి కుమారస్వామి, చింతం వెంకట స్వామి, నాయకులు రాపర్తి మల్లేశం, చింతం మొగిళి, పందెన నరసింగం, పోలోజు రమేష్, కొండ్ర లక్ష్మణ్, రేగుల సదానందం, గడ్డం శ్యాం, రాచర్ల కుమార్, ఎస్ఎంస్ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు నిరుపేదలకు వరం

### -నిజామాబాద్‌లో కంటి వెలుగు ప్రారంభం

### -సర్పంచ్ కేతిరెడ్డి అరుణ

కోనరావుపేట,ప్రభాతవార్త



కంటి వెలుగు నిరుపేదలకు వరంలాంటిదని సర్పంచ్ కేతిరెడ్డి అరుణ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అరుణ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో కంటి సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కరం కోసం కంటి వెలుగు కార్యక్రమం ఎంతో దోహద పడుతుందన్నారు. నిరుపేదలు ఖరీదైనా వైద్యం చేయించుకోలేని వారికి, ఈ కార్యక్రమం వరం లాంటిదని అన్నారు. దీనిని ప్రతి క్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, ఉప సర్పంచ్ మల్లేశం, వార్డు సభ్యులు మంగ, మంజుల, లావణ్య, తిరుపతి, తాళ్లపల్లి ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కవిత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు జడ్పీ చైర్మన్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కేంద్రంతోపాటు ఓడేడు, అడవీ శ్రీరాంపూర్ గ్రామాల్లో బాధిత కుటుంబాలను పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించారు. ఓడేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు జగన్ గౌడ్ తండ్రి శ్రీపతి మొగలి మరణించగా, సర్ల లింగయ్య తల్లి సర్ల ఓదెమ్మ మరణించగా, కట్ల రమణయ్య కూతురు కట్ల శ్వేత ఇటీవల మృతి చెందగా, అదేవిధంగా అడవీ శ్రీరాంపూర్‌కు చెందిన తోట అశోక్ ఇటీవల మరణించగా వారి కుటుంబాలను జడ్పి చైర్మన్ పరామర్శించారు. ముందుగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అదేవిధంగా ముత్తారం మండల కేంద్రానికి చెందిన సలాకుల నాగరాజు అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి మరణించగా, కుటుంబ సభ్యులను కూడా జడ్పి చైర్మన్ పరామర్శించారు. ఆయన వెంట ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, టేకుమట్ల జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి, నాయకులు అల్లాడి యాదగిరి రావు, ఇల్లందుల అశోక్ గౌడ్, శీలం తిరుపతి, పూదరి మహేందర్, వెల్మరెడ్డి సంజీవ రెడ్డి, పుష్ప చంద్రమౌళి, బేధ సంపత్ తదితరులున్నారు.

## కాంట్రాక్టర్‌పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### - సిపిఎం నాయకుడు బూడిద గణేష్

మంథని - ప్రభాతవార్త



మంథని డివిజన్‌లోని ముతా_రం మండలం ఖమ్మంపల్లి గ్రామశివారులోని మానేరు నది వద్ద నిర్మిస్తున్న చెక్‌డ్యాం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రెండు నిండు ప్రాణాలు బలైపోయాయని దీనికి కారణమైన కాంట్రాక్టర్‌పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన బుగ్గన సుమలత ఆమె కుమారుడు మనోజ్ 2021లో నిర్మిస్తున్న చెక్‌డ్యాం వాగువద్ద గుంతలోల పడి మృతిచెందారని ఈ సంఘటన జరిగి 2 సంవత్సరాలు గడుస్తున్నను ఇంతవరకు కాంట్రాక్టర్‌పైన ఏలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. చెక్‌డ్యాం నిర్మాణంలో ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ లేకపోవటంతో పాటు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగానే జరిగిందన్నారు. ఈ సంఘటనకు భాద్యులైన వారిపైన చర్యలు తీసుకుంటూ మృతుల కుటుంబానికి రూ.50లక్షలు నష్టపరిహారం చెల్లించి కుటుంబలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో భాదిత కుటుంబానికి న్యాయం జరిగేవరకు సిపిఎం పార్టీ పక్షాన ప్రజాసంఘాలతో కలిసి ఆందోళనలు పోరాటాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మృతుల కుటుంబ సభ్యులు బుగ్గని రవి, రాజేశం, బక్కని మణిదీప్‌లు పాల్గొన్నారు.

## సుకన్య సమృద్ధి యోజన మేళాపై అవగాహన సదస్సు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో తపాలా కార్యాలయంలో సుకన్య సమృద్ధి యోజన మేళాపై బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ దురిశెట్టి రాజేశం శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల బంగారు భవిష్యత్తుకు కొండంత అండగా ఈ పథకంను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఇట్టి పథకాన్ని గ్రామీణ ప్రజలు వినియోగించుకుని ఆడపిల్లల చదువుకొరకై, వివాహం కొరకై ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు, కావ్య, నిహారిక, నాగార్జున, హారిక, రష్మిక, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఆల్ఫోర్స్ పాఠశాలలో మహాశివరాత్రి వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:



మండల పరిధిలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ పాఠశాలలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలను ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ నరేందర్‌రెడ్డి ఆద్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు మహాశివరాత్రి పండగ ప్రాముఖ్యతను ఉపవాస జాగరణ గురించి తెలిపారు. అనంతరం విద్యార్థులు స్వయంబు లింగానికి అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

### -పదో తరగతి విద్యార్థులు స్టడీమెటీరియల్ అందజేత

### -ప్రధానోపాధ్యాయురాలు శారద

కోనరావుపేట,ప్రభాతవార్త



విద్యార్థులు ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ప్రధానోపాధ్యాయురాలు శారద అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి కేతిరెడ్డి గంగారెడ్డి పదో తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే విజయాలు ముగింట్లో నిలుస్తాయన్నారు. పదో తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యంతో గంగారెడ్డి రూ. 5 వేల విలువ గల స్టడీమెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విరాళ దాత కేతిరెడ్డి గంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్, గుండ తిరుపతిగౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### జడ్పీటిసి బొద్దుల ఎంపీపీ రమాదేవి

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ గ్రామాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న వారి కోసం తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు అనే కార్యక్రమాన్ని చేపడు తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్, ఎంపీపీ కూసుమట్ల రమాదేవిలు అన్నారు. శుక్రవారం పెద్దాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో రెండో విడత కంటి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంకణాల భారతి, ఎంపీడీవో వేణు గోపాలరావు, వైద్యాధికారి సంపత్‌రెడ్డి లతో పాటు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the General Public and all the Financial Institutions that my client "MAMIDALA PANDURANGA VITTAL s/o Srihari Mamidala, R/O H. No. 1-29, Gangapuram village of Buggaram Mandal, Jagtial District, T.S.," has approached Banks for housing loan and offered his schedule property as collateral security and having purchased from its original owner under Registered Sale Deed vide Doc. No. 7665/2022 dated 15-12-2022, S.R.O. Jagtial.

My client states that he had lost original link document of the above said property Regd. Sale Deed Doc. No. 5270/2006 date 19-12-2006, S.R.O., Jagtial and My client searched the same with earnest efforts, but not traced out and lodged a complaint before P.S. Raikal and concerned Police got issued Certificate dated 08-02-2023. Hence the General Public and all the Financial Institutions in particular are hereby requested that if any person has the Regd. Sale Deed Doc. No. 5270/2006 date 19-12-2006, S.R.O., Jagtial or has any charge or claim over the schedule of property, the same may be informed to the undersigned within (7) days of this publication.

"SCHEDULE OF PROPERTY"

"House property bearing H. No. 1-3-157/2, in Sy. No. 426, to the extent of 98.66 Sq Yards, Krishnanagar locality of Jagtial Town and District, T.S., bounded by East: 30 Ft Wide Road, West: Place of S. Vijaya, North: Place of M. Sathaiah, South: Place of M. Srinivas,

Ch. Rama Krishna Rao, ADVOCATE, B.A.,LL.B.
H,No. 7-5-10, Vidya Nagar, JAGTIAL (Dist)-505327, Telangana.

# ఘనంగా సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

బిఆర్ఎస్ పార్టీ అధినేత, ఉద్యమ స్ఫూర్తి దాత తెలంగాణ ఆశాజ్యోతి సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట అర్బన్ పార్టీ ఆధ్వర్యంలో పంచముఖ హనుమాన్ టెంపుల్‌లో పూజలు చేసుకుని హోమం కాల్చి మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. అర్బన్ పార్టీ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మటి సమ్మిరెడ్డి. జమ్మికుంట సొసైటి చైర్మన్ పొనగంటి సంపత్ లు మాట్లాడుతూ.... బావి భారత ప్రధాని కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ జన్మదిన వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఒక పర్వదినంగా



జరుపుకోవడం ఎంతో సంతోషకరం అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే గొప్పగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలిచిందన్నారు. రైతన్నలకు ప్రతి ఎకరాకు 10వేలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, ఏకైక సిఎం కేసీఆర్ అన్నారు. సంక్షేమ పథకాలతో అభివృద్ధిని అన్ని రంగాల్లో విజయం సాధించి భారత దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. సిఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్‌లో భారతదేశానికి ప్రధాని కావాలని కోరారు. ఆంజనేయ స్వామి అంతటి శక్తిని సిఎం కేసీఆర్ కు ప్రసాదించాలని వారు భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పొనగంటి సారంగం, బిఆర్ఎస్‌వి పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్, జమ్మికుంట బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు సమ్మెట సదానందం, జమీర్, సదానందం, ముద్రగడ నవీన్, సూధం సత్యం, మధుసూదన్ రెడ్డి, ఏబూసి శ్రీనివాస్, ఆవుల తిరుపతి, సమ్మయ్య, రాము, జహంగీర్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్రమ్ కార్డు నమోదు కుటుంబానికి ఆసరా

**చొప్పదండి ప్రబాతవార్త:**



చొప్పదండి పట్టణ మున్సిపాలిటి 8వ వార్డు ఆవరణలో కౌన్సిలర్ రాజన్నల ప్రణీత రాజు అవగాహన కల్పించారు. ఈ శ్రమ్ కార్డు నమోదు కార్యక్రమాన్ని 8వ వార్డు ఆవరణలో కురుమ సంఘం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ పాల్గొని ఈ శ్రమ్‌కార్డు అందరు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని కోరారు. తద్వారా ప్రతి ఒక్కరూ ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. ఈ శ్రమ్ కార్డు నమోదు చేసిన కార్మికుడికి ప్రమాదబీమ పాలాసి క్రింద రెండు లక్షల రూపాయలు, అంగవైఖల్యం ఉన్నవారికి లక్ష రూపాయలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ పథకంతో చాలా ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌సి సెంటర్ నిర్వహకులు గసికంటి సోనియా, ఆర్‌పి సౌందర్య, ఆటోరిక్షా డ్రైవర్స్ కార్మికులు స్ట్రీట్ వెల్డర్స్ మహిళా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపిన ఘనత సిఎం కెసిఆర్‌దే

**- కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ అన్నారు. సిఎం కెసిఆర్ 69వ జన్మదిన వేడుకలను ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చాతట్ల కాంతయ్యతో కలిసి జూలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఆలోచన విధానాలతో, ప్రతీ ఒక్క రంగాన్ని అభివృద్ధి దిశలో తీసుకొని వెళ్తున్న తెలంగాణ దిక్సూచి కెసిఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మొగురం రమేష్, సర్పంచ్ దారబోయిన నర్సింగ్ యాదవ్ , సింగల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, కో ఆప్షన్ సభ్యులు లాల్ మొహమ్మద్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పొలగాని సతీష్, వార్డు మెంబర్ అంకూస్, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాజేశం, పొట్టాల మల్లేశం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు క్రిష్ణమూర్తి, తాటిపల్లి రాజలింగం, తొగరి శ్రీనివాస్, అమరగాని శ్రీనివాస్, హనుమాండ్ల సంపత్, గుమ్మడి రాజిరెడ్డి తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి చేయూతనందించిన కొత్తూరి మహేష్

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణానికి చెందిన కల్లెపెల్లి శంకరయ్య ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందారు. రిక్షా తొక్కుకుంటూ జీవనం సాగించేవాడు. వారి పరిస్థితిని చూసి చలించిన కొత్తూరి మహేష్ మృతుడి కుటుంబానికి 25 కిలోల బియ్య తక్షణ సహాయంగా వెయ్యి రూపాయల నగదు అందజేశారు. ఎప్పుడు సహాయం కావల్సిన మేమున్నామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్లూరి శ్రీనివాస్, చింటు, గుండేటి విజయ్ కుమార్, హరీష్, రాజు, వంశీ, పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి**

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



కంటి వెలుగు కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని రేగుంటలో ఎంపిపి సరోజన ఆదిరెడ్డి గ్రామ సర ్పంచ్ కుందేళ్ల నర్సయ్య ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరంలో సిఎం కెసిఆర్ పుట్టినరోజును పురష్కరించుకుని కెసిఆర్, కెవిఎస్ఆర్ అక్షరాలతోతయారు చేయించిన కేక్ కట్ చేసి జన్మదిన సంబురాలు ఘనంగా జరిపారు. ఈ మేరకు ఎంపిపి మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలను, మందులను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాల్లారెడ్డి, బిఆర్ఎస్ మండలాపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి సాయిరాం, మాజీ ఎంపిటిసి రాములు, విఎస్ఎస్ చైర్మెన్ రాజన్న, కంటి వెలుగు క్యాంప్ వైద్యాధికారి రాహుల్ శర్మ, పంచాయితీ కార్యదర్శి విజయ్, ఎస్‌సెల్ అధ్యక్షుడు నరహారి, సూపర్‌వైజర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది శివకుమార్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## రామగిరి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా శివ

**రామగిరి,ఫిబ్రవరి17,ప్రభాతవార్త**



రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా దాసరి శివ గురువారం రాత్రి నియామకమయ్యారు. వివరాల్లోకి వేళ్ళితే ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాలతో గురువారం రాత్రి పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు జెమిని గౌడ్ నియమకంకు సంబంధించిన పత్రంను రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంకు చెందిన దాసరి శివను నియామిస్తూ గురువారం రాత్రి అందించారని శుక్రవారం శివ తెలిపారు. ఈసందర్భంగా శివ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన శ్రీపాద ట్రస్టు చైర్మెన్ దుద్దిళ్ళ శ్రీనుబాబుకి, అదే విధంగా మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యదవ్, రామగిరి మండల పార్టీ అధ్యక్షులు తోట చంద్రయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొప్పుల గణపతి, తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**- మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్**

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

యువజన కాంగ్రెస్ కార్యకర్తలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల



నాటికి సైనికుల్లా పనిచేయాలని యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నఓదాల గ్రామంలో ఆయన నూతన కమిటిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో యూత్‌కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేయటం జరుగుతుందని ఈ కమిటీలు రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌పార్టీని శ్రీధర్‌బాబును గెలిపించటానికి సైనికుల్లా పనిచేస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా లింగాల హరీష్, ఉపాధ్యక్షునిగా మంథని శ్రావణ్, ముత్యాల లక్ష్మణ్, ప్రధానకార్యదర్శిగా గువ్వల ఉదయకిరణ్, కార్యదర్శిగా జంభోజు రంజిత్, కోశాధికారిగా ముత్యాల కారీ ్తక్, ప్రచార కార్యదర్శులుగా రాజ్‌కుమార్, లింగాల మల్లేశ్, మహేశ్, సహాయకార్యదర్శిగా పల్లె రవిందర్, జాగిర్ల సారయ్యను నియమించారు. ఈ కార ్యక్రమంలో మాజీ సర ్పంచ్ నాగుల రాజయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, ఆరెల్లి కిరణ్‌గౌడ్,దొరగోర్ల శ్రీనివాస్‌యాదవ్, పోగుల సాగర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రూ.10వేల విలువజేసే బట్టల వితరణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం శాసన మండలి చీఫ్ విప్ బసన్న సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పడాల స్వామి గౌడ్, పెద్దపల్లి జిల్లా వికలాంగుల అధ్యక్షురాలు గౌరెడ్డి పేట గ్రామానికి చెందిన లక్ష్మి స్వప్నకు 10రూపాయల విలువజేసే పెళ్లి బట్టలను అందజేశారు. ఈ నెల 24న పెళ్లి ఉన్నందున గత నాలుగు రోజు క్రితం శాసన మండలి విప్ భాను ప్రసాద్ రావును సంప్రదించగా, స్పందించిన భాను ప్రసాద్ రావు బసన్న సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పడాల స్వామి గౌడ్‌కు వివరించడంతో లక్ష్మి స్వప్నలకు 10వేల రూపాయల విలువ గల బట్టలను ఆయన అందజేశారు.

జగిత్యాల వార్త

## టి సెర్ప్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి జన్మదిన వేడుకలు

జగిత్యాల,ప్రభాతవార్త :



సెర్ప్ జగిత్యాల జిల్లా జేఏసి వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో పాలాభిషేకం చేసి కేక్‌కట్ చేసిన జగిత్యాల జిల్లా టి సెర్ప్ జాక్ సభ్యులు.నాయకులు వోదెల గంగాధర్,మెట్టు దాస్,కోల శ్రీనివాస్ చక్రవర్తి, బి. రవీంధర్, రవేష్, పి. గంగారాం, తిరుపతి, పి. విద్య సాగర్,పద్మ,లక్ష్మి,అశోక్,సురేందర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేతి వృత్తుల వారికి ఆధునిక శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు

జగిత్యాల,ప్రభాతవార్త :



చేతి వృత్తుల వారికి ఆధునిక సాంకేతికతో శిక్షణలు తీసుకొని మంచి ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని తద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని నాబార్డు ఎజియం మనోహర్‌రెడ్డి అన్నారు.జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామంలో చేతి బట్టలు అల్లె మహిళ సంఘాల సభ్యురాళ్ల యూనిట్లను ఆయన ఆకస్మికంగా సందర్శించి వారి స్థితి గతులను అడిగి,వారికి నాబార్డు ద్వారా ఆధునిక బట్టల అల్లకంపై త్వరలోనే శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.సర్పంచ్ జంగ జలేంధర్, జనవికాస్ సంస్థ సిఈవో సంపత్‌కుమార్,ఎపియంం వి.గంగాధర్ ,సిసి సంతోష్, వివో అధ్యక్షురాలు,వివోఏ గంగభవాని,పలువురు మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల ఆశాజ్యోతి సిఎం కెసిఆర్

### - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



సబ్బండ వర్గాల ఆశాజ్యోతి సిఎం కెసిఆర్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎనో్న కష్ట నష్టాలు, అపనిందలు సైతం లెక్క చేయకుండా ప్రాణాలు ఫణంగా పెట్టి తెలంగాణ ఉద్యమం చేపట్టి ప్రత్యేక తెలంగాణ సాధించడంతోపాటు బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన సిఎం కెసిఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, భావి భారత ప్రధానిగా, అఖండ భారత వనిని అభివృద్ధి పథం వైపు నడిపించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సెలర్లు పస్తం హనుమంతు, ఉప్పు రాజ్‌కుమార్, బండారి శ్రీనివాస్, కొయ్యడ సతీష్, కుక్క నాగరాజు తదితరులున్నారు.

# పట్టణశాఖ, మండల శాఖలు వేర్వేరుగా సీఎం కేసీఆర్ బర్త్‌డే వేడుకలు

## కొండాపూర్‌లో కేసీఆర్ విగ్రహానికి అభిమాని పాలాభిషేకం

## మండల కేంద్రంలోని హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ

చిగురుమామిడి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 69వ జన్మదిన వేడుకలు చిగురుమామిడి మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా మండల శాఖ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఇక పట్టణశాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణంలో జడ్పీటీసీ గీకురు రవీందర్ ముఖ్య అతిథులుగా కేసీఆర్ జన్మదినాన్ని



పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఇరు సమావేశాల్లో ఎంపిపి, జడ్పీటీసీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ సిద్ధించే వరకు పోరాటం చేసిన మహా నేత కేసీఆర్ అని అభివర్ణించారు. భవిష్యత్‌లో కేసీఆర్‌ను దేశ ప్రధానమంత్రిగా చూడాలని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామోజు రజిత, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, సాంబారి కొమురయ్య, ముప్పిడి నర్సింహా రెడ్డి, సుద్దాల ప్రవీన్, రామోజు కృష్ణమాచారి, ఒంటెల కిషన్ రెడ్డి, పెనుకుల తిరుపతి, ముక్కెర సదానందం, బెజ్జంకి రాంబాబు, బోయిని మనోజ్, చిటుమల్ల శ్రీనివాస్, బెజ్జంకి అంజయ్య, విష్ణమాచారి, కరివేద మహేందర్‌రెడ్డి, ఎస్‌కే సిరాజ్, పిల్లి వేణు, శ్యామకూర సంపత్‌రెడ్డి, పోగాకుల శ్రీకాంత్, అందె పర్శరాములు, నాగెల్లి రాజిరెడ్డి, మాశం సదికుమార్, పీచు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొండాపూర్‌లో బత్తుల వెంకటేశ్ ఆధ్వర్యంలో కేసీఆర్ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు, పాలాభిషేకం చేశారు.



## గొల్లపల్లిలో ఘనంగా సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచనల మేరకు బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను గొల్లపల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కోమల జలేంధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జలేంధర్ మాట్లాడుతూ దేశ రాజకీయాలు తెలంగాణ వైపు చూసేలా సిఎం కెసిఆర్ అడుగులు వేస్తూ,అభివృద్ధిలో తెలంగాణను దేశంలో ప్రథమ స్థానంలో ఉంచారని ఆయన అన్నారు.మునుముందు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని,దేశ రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని చూపాలని సిఎం కెసిఆర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షులు బోండ్ల నాగరాజ్,ఐతరవేని మల్లయ్య,ఐతరవేని ఆశాలు,కోమల్ల గంగాధర్,కోమల్ల చంద్రయ్య,ఐతరవేని మధు,ఐతరవేని రాకేష్,బొండ్ల జలేంధర్,రేగుల రవి,రేగుల గంగయ్య,ముదిరాజ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

మంథని - ప్రభాతవార్త



రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. జడ్పీచైర్మన్ పుట్ట మదు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల శాఖ అధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅథితిగా హజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నిండునూరేళ్లు జీవించాచలని దేశానికి దిశ దశ చూపే వ్యక్తిగా ఎదగాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్,సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, యూత్ అద్యక్షుడు కొండ రవిందర్, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, ఎక్కటి అనంతరెడ్డితో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం కెసిఆర్ 69వ జన్మదిన వేడుకలు

## ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత సిఎం కెసిఆర్‌దే..

## సంక్షేమ పథకాలల్లో తెలంగాణ బేష్

## జెడ్పిటిసి గోస్కుల జలేంధర్

గొల్లపల్లి,ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి కెసిఆర్ 69వ జన్మదిన వేడుకలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచనల మేరకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం స్థానిక గొల్లపల్లి మండల పరిషత్ ఆవరణలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి గోస్కుల జలేంధర్ మాట్లాడుతూ ముందుగా సిఎం కెసిఆర్‌కు 69వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కెసిఆర్ అంటేనే ఒక చరిత్ర అని,2001 లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని



స్థాపించి,13 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని 2014లో సాధించి,తెలంగాణ రాష్ట్రానికి జాతిపితగా నిలిచిన మహానీయుడు సిఎం కెసిఆర్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, సిఎం సహాయనిధి,మిషన్ భగీరథ, కాకతీయ,పల్లె ప్రకృతి వనం,డంపింగ్ యార్డులు, హరితహారం, నర్సరీలు,నూతన గ్రామ పంచాయతీలు, శ్మశాన వాటికలు,తదితర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని జలేంధర్ అన్నారు. సిఎం కెసిఆర్ యాదాద్రి లక్ష్మి నరసింహాస్వామి, కొండగట్టు అంజన్న స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోస్కుల జలేంధర్,ఎంపిపి నక్క శంకరయ్య,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శి చౌటపెల్లి తిరుపతి,ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు,ఎఎంసి వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,మండల పట్టణ అధ్యక్షులు పడాల జలేంధర్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఒరుగుంటి అశోక్‌రావు,మాజీ ఎఎంసి చైర్మన్లు ముస్కు లింగారెడ్డి,మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,జిల్లా గ్రంథాలయ సభ్యుడు మారంపెల్లి బాబు,ఉప సర్పంచ్ మారం రాజశేఖర్,సర్పంచులు,ఎంపిటిసిలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# ఉపాధిహామీ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్

మానకొండూర్, ప్రభాతవార్త :

జాతీయ గ్రామీణ హామీ ఉపాధిహామీ పెండింగ్‌లో ఉన్న కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం మానకొండూర్ మండలం వేగురుపల్లి గ్రామంలో కొనసాగుతున్న జాతీయ ఉపాధిహామీ పనులను వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితేనే గాని డొక్కనిండని ఉపాధిహామీ కూలీలకు 2నెలలుగా కూలి డబ్బులు పెండింగ్ పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్ డిజిల్ గ్యాస్ ధరలను రోజురోజు పెంచుతున్నారని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయని పెరిగిన ధరలతో వ్యవసాయకూలీలు ఉపాధి హామీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని ఆరోపించారు. పిల్లలకు ఫీజులు హాస్పటల్ చార్జీలు ఇటు కట్టుకోలేక పూట గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాలో 3,4 నెలలుగా ఉపాధిహామీ కూలీల డబ్బులు బాకాయి పెట్టడం సిగ్గుచేటన్నారు. పెండంగ్‌లో ఉన్న ఉపాధిహామీ కూలీ డబ్బులను వెంటనే విడుదల చేయాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో నిరసన వ్యక్తం చేస్తామన్నారు.



## కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

### ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### ప్లాస్టిక్ నిషేధితలో భాగంగా బట్టసంచులు పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త :




తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణి, ప్రసూతి స్త్రీలకు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ సూచన మేరకు జిల్లా అధ్యక్షుడు దండె వెంకన్న ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని స్థానిక కూరగాయల మార్కెట్‌లో పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ నిషేధితలో భాగంగా సీఎం కేసీఆర్ ఫోటోతో ముద్రించిన బట్టసంచులను అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కేసీఆర్ సేవాదళ్ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ సేవాదళ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవాకార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయినాథ్, బింగి రాజ్‌కుమార్, బొద్దుల వెంకటేశం, రాయవేని శ్రీను, దాసరి సంపత్, నిట్టూ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ ముఖ్యమంత్రి, అభివృద్ధి ప్రధాత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 69వ జన్మదిన వేడుకలను పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటూ మండలం లోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. సీయం కేసీఆర్ అలుపెరగని పోరాటయోధుడని, నిరంతర శ్రామికుడని, పోరాటాల తెలంగాణ గడ్డపై ఉద్భవించిన వీరపుత్రుడని కొనియాడారు. స్వరాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడు, అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మాడల్‌లా నిలిపిన దర్శనీకుడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ



సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, రుద్ర శ్రీనివాస్, ఎంబేరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఫహీం, సనావొద్దీన్, కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, గడ్డం మధు, జిందం లక్ష్మీనారాయణ, భూంరెడ్డి, సేవాపతిరాజు, భూమయ్య, నాగరాజు, వినోద్, సత్యపాల్‌లతో పాటూ పలువురు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

తెలంగాణ స్వాతంత్ర యోధుడు, బంగారు తెలంగాణ స్వాప్నికుడు



ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను మంథని నియోజక వర్గ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి, పెద్దపల్లి జిల్లా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిఆర్ఎస్ కమాన్‌పూర్ మండల శాఖ అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, సర్పంచ్‌లు నీలం సరిత, బోల్లపల్లి శంకర్ గౌడ్, తాటికొండ శంకర్, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసిలు కోలేటి చంద్రశేఖర్, బోనాల వెంకటస్వామి, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, కమాన్‌పూర్ సింగల్ విండో వైస్ చైర్మన్ తిరుపతి, ఉప సర్పంచ్‌లు పోలుదాసరి సాయి కుమార్, కమాన్‌పూర్ మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి.ఇంతియాజ్, కమాన్‌పూర్ మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఇనగంటి రామారావు, మల్యాల రాంచంద్రం గౌడ్, రాచకొండ రవి, బాద్రపు మల్లేష్, నీలం శ్రీనివాస్, పెండ్లి నారాయణ, గడప క్రిష్ణమూర్తి, దామెర సంపత్, నక్క శంకర్, ఎండి.మొఖీద్, ఎలబోయిన రాంమ్మూర్తి, దేవనూరి చంద్రమౌళి, నీల రాజయ్య, దండె కిషన్, కుందారపు సత్యనారాయణ, ఢీకొండ కొమురయ్య తదితరులున్నారు.

## ఆలయ అభివృద్ధికి నిధులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని డబ్బా గ్రామంలో బిల్కుల మల్లన్న ఆలయానికి రూ.3లక్షల నిధులు ప్రొసిడింగ్ పత్రాలను జడ్పిటిసి కంఠం భారతి రమేష్ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర ్పంచ్‌లు పుప్పాల నర్సయ్య, కంఠం రమేష్, బైన నడ్పి నర్సయ్య, ఉప సర్పంచ్ దేవరెడ్డి, నడ్పి మల్లయ్య, కోటి అరుణ్, మేకల కిట్టు, నాగరాజు, నర్సయ్య, ఆశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపల్లి జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన సాంబ శివ గౌడ్ గౌరిల వివాహ రిసెప్షన్ వేడుకల్లో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట రెతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, సీనియర్ నాయకుడు నాగినేని జగదీశ్వర్ రావు, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రావుల సతీష్, అధికార ప్రతినిధులు చిత్తుల శ్రీనివాస్, బేధ సంపత్, సర్పంచ్‌లు మహేందర్ యాదవ్, తుంగాని సమ్మయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు చల్ల సమ్మయ్య, తోట సత్యనారాయణ, వెలుమరెడ్డి సంజీవ రెడ్డి తదితరులున్నారు.

## ఢిల్లీ పీఠంపై చక్రం తిప్పనున్న కేసీఆర్

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు

మానకొండూర్, ప్రభాతవార్త :



రాబోయే ఏడాది కాలంలో ఢిల్లీ పీఠంపై ముఖ్యమంత్రి కేసీఆర్ చక్రం తిప్పనున్నన్నారని సుడా చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణను తీసుకువచ్చిన గొప్పనేత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దేశ ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, గ్రామసర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అడప శ్రీనివాస్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జి గుర్రం కిరణ్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శాతరాజు యాదగిరి, నెల్లి శంకర్, దండుబోయిన శేఖర్, పిండి సందీప్, గొల్ల శ్రీనివాస్, ఆరెపల్లి కిరణ్, ఇస్కుళ్ల ఆంజనేయులు, రామగిరి ఆంజనేయులు, పడాల శంకరయ్యగౌడ్, పొలాడి రామారావు, అడప శ్రీనివాస్, పార్నంది కిషన్, ఎడ్ల సతీష్, ఎర్ర మల్లయ్య, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



అక్రమంగా రేషన్ బియ్యం సరఫరా చేస్తున్న సమాచారం మేరకు పట్టణ శివారులో తనిఖీలు నిర్వహిస్తుండగా టిఎస్25టి 1807 బోలేరో ట్రాలీలో పిడిఎస్ రైస్ బియ్యం సరఫరా చేస్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి తనిఖీల్లో 20 క్వింటాల్ల బియ్యంను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను పట్టుకోగా అతనే యాజమాని, డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది. కాగా అతని పేరు బండారి మల్లయ్య ఇతను జిల్లాలోని పెగడపల్లి మండలంలోని కీచులాటపల్లి గ్రామవాసిగా గుర్తించారు. ఇతను జిల్లాలోని గంగిరెద్దుల వద్ద తక్కువ రేటుకు బియ్యం కొనుక్కొని ఆర్మూర్‌లో ఎక్కువ రేటుకు అమ్ముకోవడానికి వెళ్తుండగా పట్టుకున్నట్లు సమాచారం.పోలీసులు పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని వాహానాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

# రామగుండంలో పాదయాత్రల జోరు

**- ఎవరి ధీమా వారికే - ఎన్నికల మూడ్‌లోనే నాయకులు !**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం (జనరల్)లో ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల మూడ్‌లో మునిగిపోయారు. సాధారణ ఎన్నికల సమయం మరో పది నెలల సమయం ఉన్నప్పటికీ ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులు మాత్రం ఒక నిమిషం కూడా సమయాన్ని పరిగణలోకి తీసుకొని ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. గత రెండు వారాల పాటు కాంగ్రెస్ పార్టీ, అధికార టిఆర్ఎస్–బిఆర్ఎస్ పార్టీల నాయకులు ప్రజారణ్యంలో తిరుగుతున్నారు. ఇందులో అధికార పార్టీ తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఇంటింటికి కెసిఆర్ పథకాల అమలుపై ఆరా తీస్తున్నారు. కెసిఆర్



పరిపాలనలో ఎంత మంది లేద ప్రజలకు కెసిఆర్ పథకాలు ఏమేమి అందాయి అనే సమాచారాన్ని పూర్తి స్థాయిలో సేకరిస్తూ ప్రజల్లో ఇప్పటి నుంచి ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరుపున రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కూడా ప్రతి ఇంటికి గడపగడప కార్యక్రమం తీసుకొని ప్రతి రోజూ రెండు డివిజన్లలో తిరుగుతూ వారి వారి వివరాలు సేకరిస్తున్నారు. ఇదంతా ఒక ఎన్నికల ప్రచారం మాదిరిగా నడుస్తుంది. ప్రస్తుతం వివిధ పార్టీల అభ్యర్థులు స్వయంగా కలుస్తున్నారు. ఈ కలయికతో ఎదుటి వారి ఆవభావాలను గ్రహించి సదరు నాయకులు సంతృప్తి చెందుతున్నట్లు కనిపిస్తుంది. అందుకు నిదర్శనం వారి ముఖ కవళికలు చూస్తే వారి ఆలోచన అంఛనాలు తెలుస్తున్నాయి. ఏది ఏమైనా ఎవరి అంఛనాలు వారికి సంతృప్తికరంగా ఉన్నాయని భావిస్తు న్నారు. అయితే ఇక్కడ ఒక తేడా గుర్తించాలి. అధికార పార్టీ తరుపున



ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులతో గడప గడపకు తిరుగుతున్నారు. ప్రజల సమస్యలపై అక్కడిక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గాలు చూపుతున్నారు.

# ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలో సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధిచౌక్‌లో టపాసులు కాల్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అసుపత్రులో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి అందజేశారు. బైపాస్ రోడ్డులో మొక్కలు నాటారు.



పోచమ్మ దేవాలయం కమిటి అధ్వర్యంలో రాగి జావ పంపిణి చేశారు. ఈ సందర్భంగా టిపిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్ మాట్లాడుతూ తెలంగాణ సాధించుకొని దేశంలోనే అదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అందజే యడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సి పల్ చైర్‌పర్సన్ జిందం కళ, జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, గడ్డ నర్సయ్య, జిందం చక్రపాణి, కమలాకర్, నాయకులు బోల్లి రాంమోహన్, సత్తర్, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్వర్యంలో ....**

బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిష్ అధ్వర్యంలో కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సింగ్ కాలేజిలో కేక్ కట్ చేసి శుభాకంక్షాలు తెలిపారు. అనంతరం కాలేజిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ అలయం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

**- జిల్లా రైతు బందు సమితి అధ్వర్యంలో....**

జిల్లా రైతుబందు సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య అధ్వర్యంలో సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రైతుబందు ప్రవేశపెట్టిన నాయకుడు సిఎం కేసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌పిడిసి చైర్మన్ గూదురి ప్రవిణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, గ్రంథలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రాజిరెడ్డి, దార్నాం లక్ష్మినారయణ, మాధవి, అగ్గిరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో సిఎం కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలోని జగదాంబ సెంటర్‌లో గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ 69 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల కోసం మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి రాష్ట్ర, దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. అలాగే శ్రీ మల్లిఖార్జున స్వామి ఆశీస్సులు ఉండాలని స్వామిని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, పార్టీ కన్వీనర్ డాక్టర్ సతీష్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతం మొగిళి, ఉప సర్పంచ్ కుమార్, నాయకులు వంగ రాయమల్లు, ఎస్ఎంఎస్ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, బుద్దే పొశెట్టి, చింతం వెంకటస్వామి, బోడకుంట మహేందర్, పందెన నర్సింగ్, రాచర్ల రాజేశం, కొంద్ర లక్ష్మణ్, నూతి శంకర్, రేగుల సదానందం, రాచర్ల కుమార్, రాచర్ల రాజేశం, గడ్డం శ్యామ్, కొంద్ర నాగరాజు, ఎండి. సర్వర్, చెరుకు రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న కళ్యాణ మహోత్సవానికి ఏసిపి ఎడ్ల మహేష్

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన ఏసిపి ఎడ్ల మహేష్ కు ఆలయ చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్, ఆలయ ఈవో బి. సదయ్య, ధర్మకర్తలు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ మల్లిఖార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవంలో ఏసిపి ఎడ్ల మహేష్, సిఐలు ఇంద్రసేనా రెడ్డి, ప్రతీప్ కుమార్, ఇతర సిఐలకు, ఎస్ఐ మహేందర్ యాదవ్, పోలీస్ అధికారులకు శాలువాలతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, ఆలయ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.




## రక్షణపై అప్రమతంగా ఉండాలి

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



రక్షణపై అప్రమత్తంగా ఉండాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ సూచించారు. శుక్రవారం ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిని జిఎం సందర్శించి, ఎల్‌హెచ్‌డి, కంటిన్యూస్ మైనర్ ద్వారా ఉత్పత్తిపై అధికారులతో సమీక్షించారు. గనిలోకి దిగి 3వ సీమ్ టాప్ సెక్షన్‌లో నడుస్తున్న కంటిన్యూస్ మైనర్ ఉత్పత్తిని, పని స్థలాలను పరిశీలించి, ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో గనికి కేటాయించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను, రక్షణతో గడువు లోపే పూర్తి చేయాలని అన్నారు. రక్షణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఉద్యోగులకు సేఫ్టీ మెనేజ్మెంట్ ప్లా పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆయన వెంట గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, గని మెనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సర్వే అధికారి అఫ్సర్ పాషా, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితరులున్నారు.

## ఓసిపి 3లో సంతకాల సేకరణ

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



భూపాలపల్లి డివిజన్‌లో క్రమశిక్షణ చర్యలకు గురైన బాధితులకు న్యాయం చేయాలని ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 ఉద్యోగులు శుక్రవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కెటికె 3 భూగర్భ గనిలో పని చేసే సాదుల ప్రకాష్ డిస్మిస్‌ను రద్దు చేయాలని, ఓవర్ మెన్, మైనింగ్ సర్దార్‌లపై తీసుకున్న క్రమశిక్షణ చర్యలను ఉపసంహరించాలని కోరుతూ సింగరేణి సిఅండ్ ఎండికి లేఖ ద్వారా కార్మికులు మనోభావాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ సూపర్ వైజర్ల నాయకులు మాదాసి రామ్మూర్తి, డి.శ్రీనివాస్, చల్లా రవీందర్ రెడ్డి, డి.మొగిలి, రమేష్ బాబు, ప్రసన్నకుమార్, రాజారాం, టిబిజికెఎస్ నాయకులు ఆకుల రాజయ్య, ఐఎన్‌టియుసి నాయకులు లింగమూర్తి, బిఎంఎస్ నాయకులు విజయ మోహన్ తదితరులున్నారు.

## శివాలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పూజలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలోని పలు ఆలయాలలో శుక్రవారం నాడు జరిపిన ప్రత్యేక పూజల్లో కరీంనగర్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అనంతరం శివ కళ్యాణం ఊరేగింపు లోను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభయాంజనేయ ఆలయంలో అర్చకులు జీవన్‌రెడ్డి పేరిట అర్చన చేశారు. శాలువాతో సన్మానం చేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు. వారి వెంట జగిత్యాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమాటల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, ముసిపట్ల రాజేంధర్, తవుటు రాంచంద్రం, వీరబత్తిని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాజుల నాటి గుడి.... ఇది రాజన్న గుడి


- శివరాత్రికి ముస్తాబైన తుంగూర్ శివాలయం
- నేటి నుండి మూడు రోజుల ప్రత్యేక పూజలు

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో గుట్టపై వెలిసిన శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి ఆలయం శివరాత్రికి ముస్తాబయ్యింది. ఈ తరుణంలో మహాశివరాత్రి ఉత్సవాలు 2023 ఫిబ్రవరి 18 నుండి 20వ తేది వరకు అంగరవంగ వైభవంగా జరుగనున్నాయి. శనివారం రోజు సుప్రభాత సేవ,వేద పారాయణం ఉదయం 5.00 గంటలకు మంగళ వాయిద్యాలతో తోరణం కట్టుట, సాయంత్రం 6.15 నిమిషాలకు శివ పార్వతుల కళ్యాణం, రుద్రాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. 19వ తేదిన ఉదయం హోమం,సాయంత్రం స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు జరుగనుందన్నారు. 20వ తేదినా ఉదయం 11.00 గంటలకు రథోత్సవం జరుగుతుందని,ఈ మూడు రోజుల పాటు గుట్ట కింద అన్నదాన కార్యక్రమాలు కూడా జరుగుతాయని చైర్మన్ కొల్లూరి ప్రభాకర్ తెలిపారు.

**స్థల పురాణం...:** ఆలయానికి వందల సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నదని, శాతవాహనుల పాలన సమయంలో అప్పటి శాతవాహన రాజులు ప్రస్తుతం ఉన్న ఈ కొండపై శాతవాహనుల పూజలు చేసేవారని అప్పుడు దట్టమైన అడవులు ఉండేవని ఆ సమయంలో సాధారణమైన వ్యక్తులు అటువైపు వెళ్లేవారు కాదు. అంచలంచెలుగా శాతవాహన రాజుల పాలన వ్యవస్థ అంతరించి పోగా వారు నిర్మించిన శివాలయం శిథిలావస్థకు గురికాగా ప్రస్తుతం 30 సంవత్సరాల నుండి గ్రామస్తులు పెద్దలు గుట్టపైన శిథిలావస్థల ఉన్న ఆలయంను నూతనంగా నిర్మించి విగ్రహా ప్రతిష్టాపన చేసి నిత్య పూజలు, శివరాత్రి పర్వదినాన శివకళ్యాణం జరపడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయం వెనుక నాగదేవత విగ్రహం పుట్టలో నుండి ఉద్భవించిందని, అప్పటినుండి ఇప్పటివరకు 12 శిరస్సు నాగుపాము రాత్రి సమయంలో వచ్చి, కొండపై వెలిసిన శివునికి పూజలు చేస్తుందని పూజలు చేసి వెళ్తుందని ఇప్పటికి చూపినవారు అంటున్నారు.

**ఆలయ విశిష్టత...:** గుట్టపై వెలసిన శ్రీ రాజరాజేశ్వర ఆలయంకు ముందు కొండపై సూర్యచంద్ర అనుబంధ ఆలయాలు ఉండటంతో ప్రతిరోజు ఉదయాన్నే సూర్యుడు ఉదయించగానే ఆ సూర్య కిరణాలు ఆలయ గోపురంపై పడి ఆలయం వెనకాల ఉన్న గణేశుని చెరువు నీటిలో పడటం మహా అద్భుతం.

**భక్తుల కొంగు బంగారం...:** రాజులు మెచ్చిన రాజన్న శివరాత్రి పర్వదినాన మూడు రోజుల



ఉత్సవాలకు వందల కొద్ది భక్తులు వచ్చి జాగారం చేసి నిద్రించి వెళ్లడం సాంప్రదాయంగా మారింది. కొత్తగా పెళ్లయిన జంటలు, సంతానం లేని వారు 11 వారాలు వస్తే సంతాన భాగ్యం కలుగుతుందని రావుల బారిన పడినవారు వస్తే రోగాలు నయం అవుతాయని, చెడు దోషాలు ఏమైనా ఉంటే దోషాలు తొలగిపోతాయని, భక్తులు ఎంతో ప్రగాఢంగా నమ్ముతారు. ఇక్కడ శివసత్తుల పూనకాలు, భక్తులు రాజుల నాటిగుడిరా ఇది రాజన్న గుడిరా అని పాటలు పాడుతూ ఆనందంతో ఉప్పొంగి పోతారు.

**ఆలయ అనుబంధ దేవాలయాలు..:** కొండ వెనుక భాగంలో నాగదేవత ఎదురుగా ఉన్న కొండపై సూర్యచంద్రుల వారు, కింద బద్ది పోచమ్మ, పెద్దమ్మ, పోతరాజు, నల్లపోచమ్మలు వెళిశారు. ఈ ఉత్సవాలకు చుట్టుప్రక్కల మండలాల నుండి కాకుండా జగిత్యాల, నిర్మల్, మంచిర్యాల్ జిల్లాల నుండి భక్తులు వస్తుంటారు.



# అనాధ పిల్లలకు తల్లిగా, తండ్రిగా ఆదరించే ప్రభుత్వాలు వస్తాయి





- డబ్బున్న వాళ్ళు కాదు మనసున్న వాళ్లు మాత్రమే సహాయం చేస్తారు
- మీరు చూపించే తల్లి ప్రేమ చాలా గొప్పది - మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** అనాధ పిల్లలను తల్లిగా, తండ్రిగా ఆదరించే ప్రభుత్వాలు వస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మికుంట కొత్త పత్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో సామూహిక అనాధ పిల్లల పుట్టిన రోజు వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి అనాధ పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అనాథ పిల్లలను ప్రభుత్వాలు ఆదుకోవాలని వారికి విద్యని అందించాలని అన్నారు. అనాథ పిల్లలకు ప్రభుత్వాలు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. పెళ్ళిళ్లు చేసుకోవడానికి కళ్యాణ లక్ష్మితో పాటు ఇంకా అదనపు స్కీం ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వాలు అనాధ పిల్లలకు ఏ లోటు లేకుండా చూడాలని కోరారు. డబ్బున్న వారు కాదు మనసున్న వాళ్ళు మాత్రమే సహాయం చేస్తారని అన్నారు. అనాథ పిల్లలపై బాల వికాస కుటుంబ సభ్యులు చూపిస్తున్న ప్రేమ గొప్పదని కొనియాడారు. అదరణకు నోచుకుని అనాథలను అక్కున చేర్చుకుని ఆదరిస్తున్న బాలవికాస స్వచ్ఛంధ సేవా సంస్థ సేవలు అభినందనీయమని కొనియాడారు. రెక్కాడితే గాని డొక్కనిందని ఆడబిడ్డలు తన వంతు సహాయం చేస్తూ అనాథ పిల్లలను అదరించి అమ్మ ప్రేమ చూపించడం గొప్ప విషయమని అన్నారు. అనాథ పిల్లలకు మా వంతు సహాయ సహకారాలు అందించి అండగా ఉంటామని అన్నారు. పిల్లలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ మాట్లాడుతూ.... సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని అనాథ పిల్లల పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని వారికి అమ్మ ప్రేమను అందించడం అభినందనీయమని కొనియాడారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ...... బాలవికాస స్వచ్ఛంధ సేవా సంస్థ ఆదరణకు నోచుకుని అనాథలను అక్కున చేర్చుకుని సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. అనాథ పిల్లలకు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. వెన్నెల సాయి వికాస్ అమూల్య, సంజన, సాయిరాం, శివలకు బాలవికాస స్వచ్ఛంధ సేవా సంస్థ కుటుంబ సభ్యుల మధ్య పుట్టిన రోజు కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాతకాల రమేష్, గాజుల భాస్కర్, బిజెపి నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, జీడి మల్లేష్, సంపెల్లి సంపత్ రావు, హోండా షోరూం యాజమాని రాజేంద్ర ప్రసాద్, ఆనంద్, బాలవికాస స్వచ్ఛంధ సేవా సంస్థ సూపర్‌వైజర్ లత, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, మండల కో ఆర్డినేటర్లు సుమలత, సంధ్య, బాలవికాస సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని ఆహ్వానిస్తారు

- సిఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా చీరల పంపిణీ
- రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి





**గోదావరి ఖని, ప్రభాతవార్త:** దేశ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు నాయకత్వాన్ని అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. గోదావరిఖనిలో సిఎం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కోలేటి దామోదర్ ఆయన తల్లిదండ్రుల స్మారకార్థం ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పేదరికం పోవాలనే సదుద్దేశ్యంతో పేద రైతు కుటుంబంలో దీపం వెలిగించి దేశంలోని రైతులందరికీ రైతు బంధు, రైతు బీమా లాంటి సంక్షేమ కార్యక్రమాలు అందించాలనే సదుద్దేశ్యంతో కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పేరుతో జాతీయ స్థాయి రాజకీయ పార్టీగా విస్తరింపజేశారని ఆయన అన్నారు. దేశంలోని రైతుల సమస్యలు పరిష్కారం కోసం బిఆర్ఎస్ ఒక వేదికగా కెసిఆర్ రూపొందించారని ఆయన పేర్కొన్నారు.

**25వేల చీరల పంపిణీ...:** సిఎం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కోలేటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గంలో 25వేల చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఉదయం గోదావరిఖని పట్టణంలోని రాజేష్ థియేటర్ సమీపంలోని ఆయన స్వగృమంలో ఈ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో వచ్చారు. మహిళలు ఊహించని విధంగా వేలాది మంది రావడం ఒక దశలో కార్యక్రమం అదుపు తప్పే పరిస్థితులు ఏర్పడ్డాయి. దరిమిలా పోలీసు అధికారులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. దీంతో గోదావరిఖని వన్‌టౌన్ సిఐ గంగాధర రమేష్‌బాబు చొరవ తీసుకొని మహిళలను అదుపు చేసి ఇక్కడ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహింలేమని ఈ రోజు సాయంత్రం నుంచి కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్లలో మహిళలకు ప్రతి ఇంటికి వచ్చి ప్రతి మహిళకు కోలేటి దామోదర్ చీరల పంపణీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రకటన చేసినప్పటికీ దాదాపు ఒక రెండు గంటల పాటు మహిళలు మారం చేశారు. మొత్తం కోలేటి ఫౌండేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌తో సహా ఆ ఫౌండేషన్ సభ్యులు అందరూ తప్పకుండా ప్రతి డివిజన్లలో తిరిగి చీరల పంపిణీ కార్యక్రమం చేస్తామని హామీ ఇచ్చాక మహిళలు శాంతించి ఇండ్లకు వెనుదిరిగారు. మొత్తం మీద కార్యక్రమం సుఖాంతం అయ్యింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్-బిఆర్ఎస్ సీనియర్ సభ్యులు, సీనియర్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్ సహా కోలేటి ఫౌండేషన్ సభ్యులు కోలేటి శ్రీనివాస్, పల్లె రమేష్, బొబ్బిలి సతీష్, సుధీర్ గౌడ్, నవీన్, చందు, సాయి, రాజయ్య, టి.రాయలింగు తదితరులున్నారు.

# రవాణా పన్ను కట్టని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రవాణా పన్ను కట్టని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి ఆర్టీవో రంగా రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రవాణా కమీషనర్, రాష్ట్ర రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగరా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వారి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలో తనిఖీలు మొదలు పెట్టి 19 వాహనాలపై కేసులు రాసి, సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. వాహన దారులు వాహన పన్నులు సక్రమంగా చెల్లించి కేసుల పాలు కాకుండా చూసుకోవాలని సూచించారు. ప్రత్యేక తనిఖీల సందర్భంగా పక్క జిల్లాల తనిఖీ అధికారులు కూడా పెద్దపల్లి జిల్లాలో తనిఖీలు నిర్వహించడానికి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకే పుట్టిన కారణజన్ములు సిఎం కేసీఆర్




- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ - ఘనంగా సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకే పుట్టిన కారణజన్ములు సిఎం కెసిఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సిఎం కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పలు కార్యక్రమాలను నిర్వహించారు. గోదావరిఖని స్టేడియం గ్రౌండ్‌లో కెసిఆర్ గోల్డ్ కప్ కోరుకంటి కబడ్డీ ఛాంపియన్ షిప్ 2023 పోటీలను టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టి, రాష్ట్రం సిద్ధించిన తరువాత రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మహానాయకుడు సిఎం కెసిఆర్ అని అన్నారు. అనంతరం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కెసిఆర్ బర్త్ డే కేక్‌ను కట్ చేసి పంచారు. రోగుల వెంట వచ్చిన సహాయకులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, అడ్డాల గట్టయ్య, దొంత శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, ఇంజపురి పులేందర్, కుమ్మరి శ్రీనివాస్, వంగ శ్రీనివాస్ గౌడ్, అడ్డాల రామస్వామి, తానిపర్తి గోపాల్ రావు, నారాయణదాసు మారుతి, బొడ్డు రవీందర్, జెవి రాజు, పర్లపల్లి రవి, కనకం శ్యాంసన్, పుట్ట రమేష్, మెతుకు దేవరాజ్, వడ్డెపల్లి శంకర్, నూతి తిరుపతి, అడప శ్రీనివాస్, మోహిద్ సన్నీ, దొమ్మేటి వాసు, రవి, వినయ్, వడ్డెపల్లి క్రాంతి, సత్యం, కెనడి, పోశం, జక్కుల తిరుపతి తదితరులున్నారు.

**గిఫ్ట్ ఏ స్మైల్‌గా ఆటో, వాటర్ కూలర్‌ను బహూకరించిన ఎమ్మెల్యే**

సిఎం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని 12వ డివిజన్‌కు చెందిన ఒక నిరుపేద కుటుంబానికి గిఫ్ట్ ఏ స్మైల్ కింద ఆటోను, మున్సిపల్ కార్పొరేషన్ 42వ డివిజన్ కల్యాణ్‌నగర్‌లోని రాజన్నల గొర్రెల, మేకల సహకార సంఘానికి వాటర్ కూలర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు బొడ్డు రజిత రవీందర్, బాలరాజ్‌కుమార్ తదితరులున్నారు.

## సామాన్యుల బతుకులను చిన్నాభిన్నం చేస్తున్న

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- హాత్ సే హాత్ జోడో యాత్రకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



**గోదావరిఖని, ప్రభాతవార్త** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల బతుకులను చిన్నాభిన్నం చేసే విధంగా వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్ర 12వ రోజు 36, 45వ డివిజన్లలో శుక్రవారం జరిగింది. ఈ యాత్రకు రామగుండం ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ యాత్రలో భాగంగా ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజలను అప్యాయంగా పలకరించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని అన్నారు. రామగుండంలో ఎమ్మెల్యే ఎన్నిక వేళ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అసమర్థ, అవినీతి పాలనను కొనసాగిస్తూ దళితుల మధ్య చిచ్చు పెట్టే విధంగా తన అనుచరులకే దళిత బంధును ఇప్పిస్తున్నారని అన్నారు. అర్హులైన దళితులకు మొండి చెయ్యి చూపిస్తున్నారని అన్నారు. సింగరేణి కార్మిక కుటుంబాలకు కనీస తాగడానికి మంచినీరు కూడా అందించలేని పాలనను కొనసాగిస్తున్నాడని విమర్శించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండర్‌ను రూ.500లకే ఇస్తామని, సొంత స్థలం ఉన్న నిరుపేదలకు ఇళ్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలను, రైతులకు 2లక్షల రుణ మాఫీ చేస్తామని, ధరణి పోర్టల్‌ను రద్దు చేసి రైతులకు అనుకూలమైన రైతు కమీషన్‌ను ఏర్పాటు చేస్తామని, ఆరోగ్య శ్రీ ద్వారా 5లక్షల వరకు వైద్య సహాయం ఖర్చులకు అందిస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనిఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, ఎండి.ముస్తాఫా, మహంకాళి స్వామి, గాదం విజయానంద్, పెద్దెల్లి ప్రకాష్, దొంతుల లింగం, చుక్కల శ్రీనివాస్, బొమ్మక రాజేష్, నంది వెంకటేష్, కౌటం సతీష్, తాళ్లపల్లి నారాయణ, పెండ్యాల మహేష్, గట్ల రమేష్, తాళ్లపల్లి యుగేంధర్, పంజా శ్రీనివాస్ తదితరులున్నారు.

# బీసీలకు మెడికల్ కాలేజీలో ఉచితంగా సీట్ ఇస్తారా..!




- కార్పొరేట్ శక్తులకు ఈ గడ్డమీద స్థానం లేదు
- సమానత్వం పేరిట రాజకీయం చేస్తే ప్రజలు నమ్మరు
- ప్రజలే నాయకున్ని ఎన్నుకుంటారు - నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలే
- ఫ్లెక్సీల్లో ఫోటోలు ఉంటే ప్రజలు గెలిపియ్యరు
- ప్రజల గుండెల్లో ఉన్నా వాళ్లకే పట్టం కట్టబెడతారు
- నాగారంలో ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** సేవ చేస్తామంటూ పల్లెలు తిరిగే కార్పొరేట్ నాయకులు బీసీలకు ఒక్కరికైనా మెడికల్ కాలేజీల్లో ఉచితంగా సీట్ ఇస్తారా అని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు ప్రశ్నించారు. శుక్రవారం కోనరావుపేట మండలం నాగారం, మల్కపేట గ్రామాల్లో నిర్వహించిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లెల్లో ప్లాంట్‌లు పెట్టే నాయకులు, గత 20 ఏళ్ల కంటే ముందే ప్రతి గ్రామంలో జర్మనీ నుంచి తెచ్చిన రూ.200 కోట్లతో వాటర్ ట్యాంకులు నిర్మించామన్నారు. చెన్నమనేని రాజేశ్వరరావు రాజకీయ స్ఫూర్తి, నిస్వార్థంగా సేవచేయాలనే తపనతోనే ప్రజల ముందుకు వచ్చానన్నారు. అందుకే ప్రజలు నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిపించారని గుర్తు చేశారు. ఫ్లెక్సీల్లో ఫోటోలు పెట్టుకుంటే నాయకులు కారనీ, ప్రజల గుండెల్లో ఉండే మనిషి తానని అన్నారు. అదానీ, అంబానీలు దివాలా తీస్తున్న ఈ రోజుల్లో కార్పొరేట్ శక్తులు వేములవాడ నియోజకవర్గంలో ఏదో చేస్తామని, ప్రజలను మోసం చేస్తే ఊరుకునేది లేదన్నారు. కార్పొరేట్ శక్తులకు ఎదురొడ్డి, వారిని ఓడించేందుకే తాను ముందు ఉంటానని అన్నారు. ప్రజల్లో గూడు కట్టుకున్న తనను వారే కాపాడతరని అన్నారు. ప్రతిమ, చల్మెడ మెడికల్ కాలేజీల్లో ఏ ఒక్కరికైనా బీసీలకు ఉచితంగా మెడికల్ సీట్ ఇస్తారని ప్రశ్నించారు. వందల కోట్లు సంపాదించుకోని కంటి తుడుపుగా కోటి రూపాయాలు గ్రామాని ఇవ్వడం కాదనీ అన్నారు. సమానత్వమని వాగ్దానాలు చేయడం కాదనీ, చేతల్లో చూపెట్టాలన్నారు. కార్పొరేట్‌కు ఈ గడ్డ మీద స్థానం లేదనీ, తన తండ్రి మాజీ ఎమ్మెల్యే రాజేశ్వరరావు రజాకార్లకు ఎదురొడ్డి ఉంటే, తాను ఈ కార్పొరేట్ శక్తులకు ఎదురు నిలబడతాని అన్నారు. నాయకున్ని అని చెప్పుకుంటే నాయకులు కాదనీ, ప్రజలే నాయకున్ని ఎన్నుకుంటారని అన్నారు. తనను మెతక వైఖరి అవలంబిస్తారని అంటున్నారని, తాను మొదలు పెడితే ఎవరూ కూడా తట్టుకోలేరని కాంగ్రెస్, బీజేపీ నాయకులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణలోనే కేవలం వేములవాడ నియోజకవర్గానికి లక్షల ఎకరాలను సాగు నీరందతుందన్నారు. మరో రెండు నెలల్లో మల్కపేట రిజర్వాయర్ ప్రారంభమైతే ఈ ప్రాంతమంతా కోనసీమగా మారుతుందన్నారు. గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు ఉండడంతో పరిపాలన సౌలభ్యం మెరుగ్గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్ బాస లావణ్య, వైస్ఎంపీపీ సుమలత, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాములు, బీఆర్ఎస్ నాయకులు రాఘవరెడ్డి, తాళ్లపల్లి సతీష్, బాస శ్రీనివాస్, రవీందర్‌గౌడ్, బాపురెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు సుకెంట అన్వేష్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాకిట సత్యం రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ చారి, సీనియర్ నాయకులు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డి, గడ్డం నరసింహా రెడ్డి, ఎడిపల్లి రాజిరెడ్డి, తూకుంట రవీందర్ రెడ్డి, అల్లూరి రాజిరెడ్డి, నవీన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, మారుతి, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యాక్షన్ రాజకీయాలను దూరం చేసి శాంతియుత వాతావరణం తీసుకవస్తాం

- ప్రజాచైతన్య యాత్రలో బిజెపి నాయకుడు సునిల్‌రెడ్డి

**మంథని - ప్రభాతవార్త:** రాయలసీయ ఫ్యాక్షన్ రాజకీయాలు హత్యారాజకీయాలు మంథని ప్రాంతంలో జరుగుతున్నాయని మంథని నియోజకవర్గంలో బిజెపికి అవకాశంఇస్తే ఫ్యాక్షన్ రాజకీయాలను దూరం చేసి శాంతియుత వాతావర్ణాన్ని తీసుకవస్తామని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. ప్రజాచైతన్యయాత్రలో భాగంగా 9వ రోజు మంథని నియోజకవర్గంలోని మల్హర్ మండలంలో పాదయాత్రనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని ప్రధానరహదారిపైన న్యాయవాద దంపతులు గట్టు వామన్‌రావు, నాగమణి లను కొంతమంది వ్యక్తులు కిరాతకంగా కత్తులతో దాడిచేసి దారుణంగా హత్యచేసి 2సంవత్సరాలు అవుతందని ఆయన అన్నారు. చట్టపరంగా పోరాడి న్యాయంచేసే వారిని దారుణంగా నడిరోడ్డుపైన నరికి చంపటాన్ని దారుణమన్నారు. రాయలసీమ ఫ్యాక్షన్ రాజకీయాల మాదిరిగా మంథనిలో హత్యారాజకీయాలు జరుగుతున్నాయని వీటిని రూపుమాటానికి బిజెపి పార్టీ కృషిచేస్తుందన్నారు. నియోజకవర్గం ప్రజలు చైతన్యవంతులు కావాలని హత్యారాజకీయాల జరుగకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇక్కడ జరుగుతున్న అరాచక పాలనపైన ప్రజలు విసుగుచెందారని ఇక్కడ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వచ్చే ఎన్నికల్లో బిజెపికి అండగా నిలుస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు కన్నం యుగదీశ్వర్, మాజీ ఎమ్మెల్యే చందుప ట్ల రాంరెడ్డి, యాత్రప్రముఖ్ వెన్నంపల్లి పాపాన్న, మండల అధ్యక్షుడు మల్క మోహన్‌రావు, నాయకులు బొమ్మన బాపురెడ్డి, పిలమర్రి సంతప్, చిలువేరి సతీష్‌కుమార్, పోతర వేన క్రాంతికుమార్, నాంపల్లి రమేశ్, భోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లి కార్జున్, మహిళామోర్చ జిల్లా కార్యదర్శి ఉడుముల విజయారెడ్డితో పాటు బిజెపి, బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ పట్టాల పంపిణీ



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు మంజూరైన డబుల్ బెడ్‌రూం పట్టాలను స్థానిక మండల ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి కేసీఆర్ బర్త్‌డే ని పురస్కరించుకొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెస చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస, జడ్పీటీసీ మంజుల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుడితో పాటు కేసీఆర్‌ను కూడా మొక్కాలి అని అన్నారు. ప్రతి ఒక్కరి ఇంట్లో సీఎం కేసీఆర్ ఫోటో పెట్టుకోవాలన్నారు. గత ప్రభుత్వాలు అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో దేశానికి పీఎం కేసీఆర్ అయితే రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అంటూ వెల్లడించారు. సీఎం కేసీఆర్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని అన్నారు. సీఎం బర్త్‌డే రోజే డబుల్ బెడ్‌రూం ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ బర్త్‌డే రోజు లబ్ధిదారులకు ఒక ప్రత్యేక రోజుగా నిలుస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రానికి ఏ ఒక్క రాష్ట్రం పోటీరాదని అన్నారు. సంక్షేమంలో అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివజ్యోతి, ఎంపిటిసి స్వప్న లింగం, సిరిసిల్ల ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మదన్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రవి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, సంధ్యారాణి, ఆర్ఐ మధు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



**చందుర్తి, ప్రభాతవార్త :**
గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తామని, సెస్ వినియోగదారుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు అన్నారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో మూడు లక్షల 50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ ను జడ్పీటీసీ నాగం కుమార్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో చందుర్తి మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. జోగాపూర్ రైతుల లోవోల్టేజీ పరిష్కారానికి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయగా రైతులు శ్రమదానంతో నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల పర్శరాములు, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గంట మల్లేశం, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, సింగిల్విండో డైరెక్టర్ నాగం శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, సెస్ ఏఈ స్రవంతి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి కేసీఆర్ బర్త్‌డే వేడుకలు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యమ పార్టీని రెండుసార్లు అధికారంలోకి తెచ్చి 8 ఏళ్లుగా ప్రభుత్వాన్ని నడిపిస్తూ రాష్ట్ర సంక్షేమ సారధిగా తెలంగాణను, పార్టీని ముందుకు నడిపిస్తున్న గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపనతో రాష్ట్ర రాజకీయాలలో సువర్ణ అధ్యాయం లిఖించిన నేత కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసేందుకు, జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెట్టారని వెల్లడించారు. భవిష్యత్తు ప్రధాని ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపిపి పడగల మానస రాజు, జడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మ్లా మధు, స్థానిక సర్పంచ్ అంకారపు అనిత, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పుట్టినరోజు ప్రతీ ఇంట్లో పండగ రోజు

## - ఎంపీపీ శరత్‌రావు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఎంపీపీ జనగామ శరత్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ముందుగా మంగళగడ్డ ఆంజనేయ స్వామి దేవాలయంలోను హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలోను ముఖ్యమంత్రి కేసీఆర్ పేరుపై అర్చన చేయించారు. కేసీఆర్ హరిత ప్రేమికుడు కావడంతో మండల నాయకులు మొక్కను నాటి వారి అభిమానాన్ని చాటుకున్నారు. గతంలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా తన అభిమానులు వృధా ఖర్చులు చేయొద్దని అభిమానులకు పిలుపునిచ్చి పేద ప్రజలకు అవసరమైనటువంటి సహాయాన్ని గిఫ్ట్ ఏ స్మైల్ పేరుతో చేయాలని కేటీఆర్ సూచించిన విషయాన్ని తూచా తప్పకుండా పాటించిన ఎంపిపి జనగామ శరత్‌రావు కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి నడుచుకుంటూ ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్న విద్యార్థులకు సుమారు డైబ్బై అయిదు సైకిళ్ళను పంపిణీ చేశారు. అలాగే పల్లెలు బాగుంటేనే పట్టణాలు బాగుంటాయి, రాష్ట్రాలు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మినటువంటి వ్యక్తి కేసీఆర్ కాబట్టి పల్లె నుండి పట్నం వరకు పారిశుధ్య కార్మికులు చేసే సేవ గొప్పదని గుర్తించి మండలంలోని సుమారు 166 మంది పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శరత్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ రైతుబంధు, రైతుభీమా ఇచ్చి ఆ ఇంట్లో పెద్దన్నగా నిలిచాడని, కళ్యాణలక్ష్మి పథకంతో ఆ ఇంట్లో మేనమామగా, కేసీఆర్ కిట్టుతో ఆ పుట్టిన పాపకి తాతయ్యగా, ఆసరా పెన్షన్ ఇచ్చి ఆ ఇంట్లో పెద్ద కొడుకుగాను ఇలా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ఒకడిగా కేసీఆర్‌ను ప్రజలు అక్కున చేర్చుకున్నారు కావున కేసీఆర్ పుట్టినరోజు ప్రతి ఇంట్లో పండుగ రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ గాండ్ల సుమతి, జడ్పీటీసీ గుండం నర్సయ్య, తెలంగాణ రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు అక్కరాజు శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్‌రావు, మాజీ సెస్ డైరెక్టర్ విజయరామారావు, పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాలింగార్చన

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో శివస్వాముల ఆధ్వర్యంలో మహాలింగార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం పల్లకీసేవ(సావ) కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పల్లకిలో శివనామ స్మరణతో, డీజే సౌండ్స్‌తో ఊ ే ం గి ం చా ర ు. గ్రామంలో ఊరేగిన శివుడికి భక్తులు మంగళ హారతులతో స్వాగతం పలికి పూజలు చేశారు. శివాలయంలో 360 దీపాలు వెలిగించి మహాలింగార్చన చేశారు. ఈ కార్య క్రమంలో



ఆలయ చైర్మన్ బోరుగాయ కమలాకర్, శివస్వాములు పాకిడే శ్రీకాంత్, పడమటి మల్లేశం, కుసుంబ కృష్ణస్వామి, బోరగాయ ప్రవీణ్, సాయి, మెరుపుల గంగాధర్, చింతల పల్లి మునీందర్‌రెడ్డి, కొండ లక్ష్మణ్, చిగుర్ల మల్లయ్య, కోరె మల్లయ్యతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు




**చందుర్తి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రం లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర రాజకీయాల్లో విజయం సాధించినట్టే దేశ రాజకీయాల్లో కూడా విజయం సాధించాలని కోరారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దేశ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగిల్విండో చైర్మన్లు జలగం కిషన్‌రావు, తిప్పని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అబ్రహం, సర్పంచులు చిలుక అంజిబాబు, గట్టు లక్ష్మినారాయణ, లింగంపల్లి సత్తయ్య, ఎంపిటిసిలు, పెగ్గర్ల రమేష్, కోఆప్షన్ సభ్యులు కమలాకర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరాటి మల్లిక్, దప్పుల అశోక్, ఈర్లపల్లి రాజు, పులి మనోహర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# త్రీఫేస్ లైన్, స్ట్రీట్ లైట్ల సౌకర్యం కల్పించండి



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని విశ్వేశ్వర వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి వెళ్లే రహదారి నుండి బుడిజంగాల కాలనీ వరకు త్రీఫేజ్ లైన్‌తో పాటు స్ట్రీట్ లైట్లు అమర్చాలని కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆ ప్రాంత ప్రజల కోరికను నెరవేర్చాలని కోరుతూ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నర్మాల సద్గుణాచారి ఆధ్వర్యంలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన అంజిరెడ్డి ఇట్టి విషయం తమ పరిశీలనలో ఉందని గ్రామపంచాయతీ సహకారంతో విద్యుత్‌శాఖ తరపున ఇట్టి విషయంకై తనవంతు కృషిచేస్తానని అన్నారు.

# విద్యుత్ కాంతుల్లో శివాలయం...



**చందుర్తి, ప్రభాతవార్త :**
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలోని శివాలయం విద్యుత్ కాంతులతో దగదగలాడుతుంది. శనివారం మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని రంగులతో, విద్యుత్ లైట్లతో ముస్తాబు చేశారు. శుక్రవారం రాత్రి విద్యుత్ కాంతులతో ఆలయం మిరిమిట్లు గొల్పింది. శుక్రవారం ఆలయంలో శివస్వాములు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం శివరాత్రి జాగరణ, ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు.

# గీత కార్మికులకు గాయాలు

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం నర్సింగాపూర్‌కు చెందిన సంపునూరు దేవయ్యగౌడ్(42) అనే వ్యక్తి శునరకవారం తాటిచెట్టు ఎక్కుతుండగా చెట్టుమీద ఉన్న కల్లుకుండ కాలుపై పడడంతో తీవ్ర గాయాల య్యాయి. తృటిలో ప్రాణాపా యం నుంచి తప్పించుకున్నాడు. దేవయ్య కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

# ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని బద్దెనపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఫేర్‌వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రూరల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన ఉపాధ్యాయురాలు దర్శనాల పద్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

## - మంథనిలో ప్రాచుర్యం పొందిన ఐదు శివాలయాలు

మంథని - ప్రభాతవార్త

ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్దిగాంచిన మంథని పట్టణంలో అనేక దేవాలయాలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. మహాశివరాత్రిని పురస్కరించుకుని పట్టణంలోని పంచ శివాలయాలు సుందరంగా ముస్తాబు చేశారు. పట్టణంలో 5 ప్రఖ్యాతిగాంచిన శివాలయాలు ఉండటం ఎంతో విశేషం. గోదావరినది తీరంలోని శ్రీ గౌతమేశ్వరస్వామి దేవాలయం. తమ్మిచెరువుకట్ట వీధిలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయం, శ్రీ బిక్షేశ్వరస్వామి దేవాలయం, రావులచెరువు కట్ట వీధిలో శ్రీ శీలేశ్వర, శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయాలు ఉన్నాయి. వీటికి అనాది నుండి ఎంతో ప్రాచుర్యం సంతరించుకుంది. గోదావరినదీ తీరంలో గౌతమేశ్వరస్వామి దేవాల యం ఉండగా పక్షిమ ముఖంగా వెలసిన ఎకైక శివాల యం శ్రీ



బిక్షేశ్వరస్వామి దేవాల యం, అదేవిధంగా ఓంకార నాదంగా శ్రీ ఓంకారేశ్వరస్వామి దేవాలయం, ఒకే చోట కొలువు తీరిన శ్రీ శీలేశ్వర, శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయం ఉండటంతో పాటు ఇక్కడ నిత్యం అభిషేకాలునిర్వహిస్తుంటారు. ప్రముఖ ప్రవచన కర్త మంథని సందర్శించిన సమయంలో ఇక్కడి బిక్షేశ్వరస్వామి దేవాలయం యొక్క ప్రాముఖ్యతను తన ౹్రవచ నాల్లో భక్తులకు నిత్యం చెపు తుంటారు. మానవుడు తన జీవితంలో ఒకసారైన మంథనిలో బిక్షేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించుకోవాలని ఆయన చెపుతుండటం విశేషం. అదేవిదంగా గోదావరి నదీ ఒడ్డున ఉన ్న శ్రీ సురాభాండేశ్వర స్వామి దేవాలయం కూడ ఎంతో ప్రాచుర్యం సంతరించుకుంది. పోలాల మద్యలో వెలసిన శ్రీ సురాభాండేశ్వర స్వామి దేవాలయానికి ఈ మద్యనే భక్తులు దేవాలయాన్ని నిర్మించారు. శివరాత్రిని పురస్కరించుకుని వేలాదిసంఖ్యలో భక్తులు గోదావరినదిలో పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించి ఈ శివాలయాలను సందర్శిస్తారు. శివరాత్రి రోజు అర్ధరాత్రి 12గంటలకు నిశిదళాన్ని స్వామివారికి సమర్పించటానికి భక్తులు క్యూ లైన్లలో వేచి ఉండటం ఇక్కడి అనవాయితీ. అదే విధంగా శివరాత్రి సందర్భంగా అన్ని శివాలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలకరించారు.




## హమాలీ సంఘం ఆధ్వర్యంలో కేక్ కటింగ్

### - పాల్గొన్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని లక్ష్మినగర్‌లోని వీరాంజనేయ హమాలీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఆర్ఎస్-బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్ హాజరై కేక్ కట్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు తెచ్చి నాయకుడు తెలంగాణ ఉద్యమ నేత కెసిఆర్ అని అన్నారు. పేదలకు, వృద్ధులకు, వృద్ధాప్య ఫించన్లు, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్, పేదలకు బియ్యం ఇలా అనేక సంక్షేమ పథకాలు అందించిన మహానుభావుడు కెసిఆర్ అని, ఆయన పేదలకు చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కేక్ కటింగ్ కార్యక్రమంలో వీరాంజనేయ హమాలీ సంఘం నాయకులు బడిపల్లి మహేందర్, పున్నం కిషన్, విఘ్నేశ్వర హమాలీ సంఘం నాయకులు ఎండి.సంధాని, ఐలు స్వామి, లక్ష్మి నరసింహా, హమాలీ సంఘం నాయకులు అట్ల నర్సయ్య, రామాంజనేయ హమాలీ సంఘం నాయకులు ముష్కెర రవి, మాదవేన రవీందర్ తదితరులు, పలువురు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి ప్రదాత సిఎం కెసిఆర్

యైటింక్లయన్‌కాలనీ, ప్రభాతవార్త.



తెలంగాణ అభివృద్ధి ప్రదాత సిఎం కెసిఆర్ అని టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని వకీలుపల్లి గనిలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాల రాజిరెడ్డి హాజరై కేక్ కట్ చేసి పంచారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం సిఎం కెసిఆర్ అనేక హక్కులను కల్పించారని అన్నారు. సింగరేణి కార్మికులు సిఎం కెసిఆర్‌కు రుణపడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శి మల్లికార్జున్, నాగెల్లి సాంబయ్య, సంపత్ రెడడ్డి, సిరిశెట్టి రాములు, బాబు రావు, రవీందర్, అంజయ్య, రాకేష్, శశ్వాంత్ రెడ్డి తదితరులున్నారు. అదేవిధంగా యైటింక్లయిన్‌కాలనీ బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేడి సదానందం, కార్పొరేటర్ సాగంటి శంకర్, టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ గౌస్, సమన్వయ కమిటీ మెంబర్లు దాసరి బాలరాజు, గుడేల్లి రాంచందర్, గోపాల్ రావు, పులి రాకేష్, సారయ్య నాయక్, పోగుల వీరారెడ్డి, దశరథం గౌడ్, బేతి చంద్రయ్య, వలీయోద్దిన్, క్రాంతి, కొత్వల రాజయ్య, కుమార్ యాదవ్, కుసం రమేష్, పాషా, కంక మల్లేష్, కొత్వాల సురేష్, స్వరూప, రోజా, సరిత తదితరులున్నారు.

## పల్లెల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని కొడపల్కల, ఊటూర్, గంగిపల్లి, చెంజర్ల, పచ్చునూర్ పలు గ్రామాల్లో ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖ్యంత్రి కేసీఆర్ జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో ముఖ్యంత్రి కేసీఆర్ దేశ ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎలగందుల సుదర్శన్, ఎంపీటీసీ గోపు మమతాశ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లం శ్రీనివాస్, తిరుపతిగౌడ్, కడప శ్రీనివాస్, దాసరి రాజు, బొంగుని రేణుక, సిరిశెట్టి రాజేందర్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

### -రక్తదానం చేసిన కార్యకర్తలు

ప్రభాతవార్త,గంగాధర..



గంగాధర మండల ం కురిక్యాలలోని ఓ ఫంక్షన్‌హాలులో చొప్పదండి శానభ్యులు సుంకె రవి:శంకర్ ఆద్వర్యంలో ముఖ్యమం త్రి చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు కార్యకర్తలు రక్తదానం చేశారు. రాబోవు రోజుల్లో కేసిఆర్ ప్రధానా మంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి,గంగాధర మండల పరిషత్ అధ్యక్షులు కంకణాల రాజగోపాల్‌రెడ్డి,కొండగట్టు దేవాలయకమిటి డైరెక్టర్ పుల్కం నర్స య్య,గంగాధర,కురిదక్యాల సింగిల్‌విండో చైర్మన్లు దూలం బాలగౌడ్,త్మిల్‌రావు,ఆరు మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కేసిఆర్ 69వ పుట్టిన రోజు వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 69వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండల కేంద్రంలో ఎంపిపి సరిగొమ్ముల పావని-వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత సీఎం కేసిఆర్ నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అలాగే దేశ రాజకీయాలలో తనదైన శైలిలో ముందుకు వెళ్తూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పసునూటి మానస మహేందర్, తిరుపతిరెడ్డి, పుట్ట రాజు, చిట్ల సరోజన నాగన్న, మాదాసు వనమాల వాసుదేవరావు, తిప్పరబోయిన మొగిళి, మట్ట రజిత వాసుదేవరెడ్డి, దిలీప్‌రెడ్డి, ఎంపిటీసిలు ఎక్కటి సంజీవరెడ్డి, చినరాయుడు, దంసాని విజయ కుమార్, తెడ్ల ఓదేలు, ఉప సర్పంచులు, మాజి సర్పంచులు, మాజి ఎంపిటీసిలు, మాజి జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పొడేటి రామస్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంస్వరన్‌రెడ్డి, యువ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన మద్దూరి కొమురమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ పంపించగా గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం వారి కుటుంబానికి అందించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మూడెత్తుల మల్లేష్ యాదవ్, కంచెర్ల రాజ్‌కుమార్, మూడెత్తుల కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు డ్రోన్ వినియోగంపై అవగాహన

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని పచ్చునూర్ గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ వినియోగంపై రైతులకు జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాఖ కరీంనగర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్రికల్చర్ డ్రోన్ల ప్రొజెక్ట్‌లో భాగంగా గ్రామంలో 25ఎకరాలలో డ్రోన్ యంత్రం సహాయంతో నానో యురియా పిచికారీపై క్షేత్రం నిర్వహించారు. వ్యవసాయంలో డ్రోన్ వినియోగం వల్ల సమయం ఆదా అవుతుందన్నారు. రైతులు ఆధునిక పద్దతి ద్వారా వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కృషివిజ్ఞాన శాస్త్రవేత్త డి.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ మహేష్ లంకటి, జి.వేణుగోపాల్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి హరీష్, ఆర్‌బీఎస్ డైరెక్టర్ సంభశివరెడ్డి, ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి, గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.

# గోండి ధర్మ గురు హిరాసుక్క చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఉట్నూర్, ప్రభాతవార్త:



గోండి ధర్మ గురు హిరాసుక్క చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ ఎక్స్ రోడ్‌లోని ఆదివాసీ పరదాన్ సమాజ్ భవనంలో నిర్వహించిన గోండి ధర్మగురు హిరాసుక్క జయంతి ఉత్సవంలో ఆయన పాల్గొని హిరా సుక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మ గురు హీరా సుక్క ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. గోండుల సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు విశేషకంగా కృషి చేశారని కొనియాడారు. ఆదివాసీ, గిరిజన ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందాల కృషి చేస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలోని తండాలు, గూడాలలో రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ మాట్లాడారు. గోండి ధర్మ వ్యవస్థాపకులుగా హీరా సుక్క ఆదివాసీ, గిరిజన సమాజా నిర్మాణానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిమ గిరిజన సలహా మండలి అధ్యక్షులు కనక లక్కేరావు, ఉమ్మడి జిల్లా రాయి సెంటర్ సార్ మేడి దుర్వ పటేల్, తహసీల్దార్ భోజన్న, జడ్పీటీసీ చారులత రాథోడ్, ఎంపీపీ జయవంత్‌రావు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్ పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



చరిత్రలో కనివినీ రీతిలో ప్రజా సంక్షేమమే పరమావదిగా అనేక పథకాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాశీర్వదంతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే జోగురామన్న ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రారం పట్టణంలోని ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా వారితో కలిసి భారీ కేక్ కట్ చేశారు. ఒకరినొకరు కేక్ తినిపించుకుంటూ కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టిన రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన కేసీఆర్ అన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, సాజిదోద్దీన్, దాసరి రమేశ్, స్వరూపరాణి, బొడగం మమత, రమేశ్, దుర్గం శేఖర్ ,రంగినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉట్నూర్‌లో సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ పట్టణంలో సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం ఉట్నూర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కేక్‌ను కట్ చేశారు. అనంతరం సీఎం కేసీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ మండల ఎంపీపీ జైవంత్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కందూకురి రమేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ పార్కులో మొక్కలు నాటిన ఎంపీపీ

నేరడిగొండ, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా మండలంలోని కుప్టి గ్రా మంలో సామాజిక కార్యకర్త కొయ్యడి గంగయ్య ఆధ్వర్యంలో కుప్టి గ్రా మంలో కేసీఆర్ ప్రకృతి వనంలో మొ క్కలు నాటి కేక్ కట్ చేశారు. పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దావుల భోజన్న, ఉప సర్పంచ్ నరేష్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మందుల రమేశ్, వార్డు, వీడీసీ చైర్మన్ నవీన్‌చారి, తర్నం సర్పంచ్ విశాల్‌కుమార్, సభ్యులు నారాయణ, వెంకటరమణ, కళ్లెం భోజన్న పాల్గొన్నారు.

## లక్కంపూర్ పాఠశాలలో ఐటీడీఏ కల్చర్ యాక్టివిటీస్

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని లకంపూర్ గ్రామంలోని బాలిక ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఐటీడీఏ కల్చర్ యాక్టివిటీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల జడ్పీటీసీ నాయకుడు అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజం ˊయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఎల్లప్పుడూ సృజనాత్మక నైపుణ్యంతో కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్ జంగు సర్పంచ్ డీటీడీఓ సౌజన్య భాస్కర్, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన మహిళలు

జైనథ్, ప్రభాతవార్త:



దేశంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం ప్రజలపై నిత్యావసర ధరలపై భారం మోపి ప్రజలను మోసం చేసే పార్టీ బీజేపీ పార్టీ అని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. శుక్రవారం మండలంలోని నిరాల గ్రామంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న సమక్షంలో మహిళ కాంగ్రెస్ నాయకురాలు, బీజేపీ నాయకురాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, సర్పంచ్ చౌదరి సునంద ప్రభాకర్, ఆదిలాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మహోత్సవ గోడ పోస్టర్ల ఆవిష్కరణ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మహా శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని ఈనెల 18న నిర్వహించే అనుకుంట గ్రామంలో మార్కం డేయ శివపా ర్వతుల కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జోగురామన్న కోరారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహాశివరాత్రి మహోత్సవ గోడ పోస్టర్లను ఎమ్మెల్యే జోగురామన్న, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ చేతుల మీదుగా విడుదల చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

తాంసి, ప్రభాతవార్త:



ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో ఎంపీపీ మంజుల శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి రవీందర్ మండల వ్యాప్తంగా ఉన్న లబ్ది పొందిన రైతుబంధు లబ్దిదారుల వివరాలను వివరించారు. అనంతరం కప్పర్ల సర్పంచ్ సదానందం కలుగజేసుకొని కప్పర్ల గ్రామంలో విక్రాంత్ సీడ్ వల్ల 20 మంది రైతులు నష్టపోయారని ఈ విషయాన్ని వ్యవసాయ శాఖకి తెలిపినప్పటికీ నష్టపోయిన రైతులకు న్యాయం జరగలేదని వాదించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వివరణ ఇవ్వగా స్పష్టంగా లేకపోవడంతో జడ్పీటీసీ రాజు కలుగజేసుకొని రైతులను దున్నుకునేలా చేయగలమా లేదా అని విచారించగా సాధ్యం కాదని వ్యవసాయాధికారి రవీందర్ తేల్చి చెప్పారు. అనంతరం పలు రెవెన్యూ శాఖ వివరాలను తహసీల్దార్ శ్రీదేవి వెల్లడించగా పలు శాఖల అధికారులు చేపట్టిన పనులు వివరాలను సమావేశం ముందు ఉంచారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రావ్యవాణి కంటి వెలుగు కార్యక్రమంపై వివరణ ఇచ్చారు. . ఈ సమావేశంలో జడ్పీటీసీ తాటిపెల్లి రాజు, ఇన్‌చార్జి ఎంపీడీఓ రవీందర్, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ సుదీర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఉట్నూర్ జడ్పీటీసీ సభ్యురాఉల చారులత రాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జాలంతండా, సక్కరామ్ తండా గ్రామాల్లో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న సంక్షేమ పథకాలను, అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని, అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వానికి 8 సంవత్సరాలు పూర్తయిన ఖానాపూర్ నియోజక వర్గంలోని ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేక పోయారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలి పించాలని కోరారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమోరే నాగోరావు, దేవసింగ్, సంతోష్, ప్రహ్లాద్, గులాబ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు

జైనథ్, ప్రభాతవార్త:



శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు రమేశ్రెడ్డి సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అదేవిధంగా దేవాదాయ శాఖ చైర్మన్ పి. వెంకట్‌రెడ్డి శాలువాతో ఆయనను సన్మానించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు రమేశ్‌రెడ్డికి శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ప్రతిమను బహుకరించారు. వీరికి పూజారి సంపతచారి పూజ కార్యక్రమాలు నిర్వహించి హారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ గురించి చైర్మన్ పి. వెంకట్‌రెడ్డి, టూరిస్ట్ గైడ్ ఉస్కామల్ల లింగన్న ఆలయ గురించి చెప్పారు. వీరితో పాటు డీఎంహెచ్ఓ రాథోడ్ నరేందర్, లెప్రసీ జిల్లా వైద్యాధికారి శ్రీకాంత్, డిప్యూటీ డీఎంహెచ్ఓ సదానందం, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీధర్, అ ఆలయ చైర్మన్ పి. వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మన్న యాదవ్, పి. గణేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సప్తాహ ముగింపు కార్యక్రమంలో జడ్పీ చైర్మన్

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని హస్నాపూర్ గ్రా మంలో అఖండ హరినామ సప్తాహ ముగింపు కార్యక్రమంలో ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ పాల్గొన్నారు. మహరాజ్ కీర్తనలను అల కించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ ఉపేందర్, గవాలే జ్ఞానోబా, గవాలే అమర్ నాథ్, సుభాష్, ప్రకాష్, ఈరోలె సుభాస్, భుజంగ్ రావు పాల్గొన్నారు.

## మహాశివ రాత్రికి ముస్తాబైన శైవ క్షేత్రాలు

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని దీపాయిగూడ, ఆనంద్‌పూర్, కంఠంలో కోటి శివ లింగాల ఆలయం, పెండల్‌వాడలోని ఆత్మలింగ హనుమాన్ ఆలయం, కోరట, భోరజ్‌తో పాటు మం డలంలోని పెండల్‌వాడ గ్రామంలో శని వారం జరిగే మహాశివరాత్రి ఉత్స వాలు సందర్భంగా మహాశివరాత్రికి శివా లయాలు ముస్తాబయ్యాయి. ఈ ఆలయాలను రంగురంగుల విద్యుత్ కాంతులతో అలంకరించారు. దీనితో పాటు పెండల్‌వాడ పక్క ఉన్న ఏడుపాయల నదిలో ఏర్పాటు చేసిన శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించనున్నారు. ఈసందర్భంగా కార్యవర్గ సభ్యులు నాగర్కర్ శంకర్, పుంద్రు రవి కిరణ్‌రెడ్డి, సంజీవ్, కిష్టారెడ్డి, సంతోష్ వీరితో పాటు బీజేపీ నాయకులు పాల్గొని ఆత్మ శివ లింగాన్ని దర్శించుకున్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలి

## -బెల్లంపల్లి సీఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు



బెల్లంపల్లి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ బిసి సంక్షేమ, జనరల్ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు ఉమ్మడి నోటిఫికేషన్(టిజి సెట్-2023) ఈ నెల 8న సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ విడుదల చేసిందని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సిఓఈ బెల్లంపల్లి ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా గురుకుల ఉపాధ్యాయులు ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తూ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుండటం వల్ల తల్లిదండ్రులు గురుకులాల వైపుకు మొగ్గుచూపడంతో పోటీ పెరిగిందన్నారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మార్చి 6వ తేదీలోపు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సంస్థ వెబ్‌సైట్ టి.జి సెట్. సిజిజి.గౌట్.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా దరఖాస్తు చేసేటప్పుడు 4వ తరగతి చదువుతున్నట్లు ధృవీకరణ పత్రం (బోనఫైడ్, స్టడీ సర్టిఫికేట్)ను అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. తెలుగు, ఆంగ్లం, మధ్యంలో ఏప్రిల్ 23న జరిగే ఈ పరీక్ష 100 మార్కులకు గాను బహులైచ్ఛిక ప్రశ్నలు ఉంటాయన్నారు. 4వ తరగతి వరకు గల సిలబస్ ఆధారంగా తెలగు నుండి 20 మార్కులు, ఇంగ్లీష్ నుండి 25 మార్కులు, మ్యాథ్స్ నుండి 25 మార్కులు, ఈవీఎస్ నుండి 20 మార్కులు, మెంటల్ ఎబిలిటి నుండి 10 మార్కులు ఉంటాయన్నారు. ఇతర వివరాలకు 9948714105 లో గానీ ఆయా జిల్లాలోని గురుకులాల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించవచ్చునన్నారు.

## రక్తదానం మహాదానం

### - ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



అన్నిదానాల కన్న రక్తదానం మహాదానమని రక్తదానం చేసేందుకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఇచ్చే రక్తం మరణ ప్రమాదంలో ఉన్న వ్యక్తికి జీవం పోస్తుందని, రక్తం విలువ తెలిసిన ప్రతీ యువతీ, యువకులు రక్తదానం చేయాలని అన్నారు. ఈ శిబిరంలో నియోజకవర్గంలోని యువకులు భారీగా తరలి వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోని లేనటువంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు పాలన చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. రక్తదానం చేసిన యువకులకు రక్తం చేకరించిన బ్లడ్‌బ్యాంక్ సంస్థను, రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పి చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి ఒక వరం

జైనూర్,ప్రభాతవార్త :



పేద ఇంటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరమని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి పాల్గొని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు ఎంపిపి కుమ్ర తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపిపి చిర్లే లక్ష్మణ్, మండల నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లల్ని కన్న తల్లిదండ్రులు ఆర్థిక కష్టాలంటే తీర్చుడానికి ఆడపిల్ల పుట్టే దగ్గర్నుంచి పెళ్లి అయ్యే వరకు ప్రభుత్వం అన్ని రకాల పథకాల ద్వారా తల్లిదండ్రులకు లబ్ధి చెందే విధంగా కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సమీర్‌ఖాన్, ఎంపిడి ప్రభుదయ, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ సీనాయర్ నాయకులు మెస్రం అంబాజి, షేక్ ఖదీర్, జిల్లా నాయకులు జాడి రవి, మండలలోని ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## సీఎం కేసిఆర్ జన్మదిన సందర్భంగా నిత్యాన్నదాన సత్రంలో అన్నదానం

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 69వ జన్మదినం సందర్భంగా కోనేరుచారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన సత్రంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ సీఎం కేసిఆర్ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు ప్రవేశపెట్టి పాలన చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ప్రజల దీవేనలతో ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గిరీష్‌కుమార్, కోనేరుచారిటబుల్‌ట్రస్టు అధ్యక్షుడు కోనేరు వంశీ, నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ ముట్టడిని జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ముట్టడిని జయప్రదం చేయాలని అదివాసి భారత్ మహాసభ జిల్లా అధ్యక్షులు రాజేష్ పిలుపు చిన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసి చట్టాలైన పేసా 1/70, జీవో నెం.3,5వ షెడ్యూల్లో ఉన్న ఆదివాసిల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆదివాసులకు ఉన్న చట్టాలను పటిష్టింగా అమలు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20వ తేదీన తలపెట్టిన ఐటిడిఏ ముట్టడిని అన్ని ఆదివాసి సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ 69వ జన్మదిన వేడుకలు మండల జడ్పిటిసి డాక్టర్ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొని క్రీడాకారుల నడుమ వాంకిడి జడ్పిటిసి డాక్టర్ అజయ్‌కుమార్, వాంకిడి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు,వాంకిడి సర్పంచ్ బండే తుకారాం ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జాబరే పెంటు, పాటగూడ సర్పంచ్ కోట్నాక కిస్టు,భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సీపీఐ జిల్లా నాయకులు గోపినాథ్, దౌలత్, మండల నాయకులతో పాటు యువకులు, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులు, పింకి, అరుణ్, రాకేష్, అజయ్, షఫిలతో పాటు యువకులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటల్ జట్లు ఎంపిక

ఆసిఫాబాద్,ప్రభాతవార్త :

41వ రాష్ట్రస్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు ఉమ్మడి ఆదిలాబాదన జిల్లా బాల్ బ్యాడ్మింటన్ బాలబాలికల అండర్-15 జిల్లా జట్లును ఎంపిక చేసినట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.నారాయణరెడ్డి తెలిపారు. ఎంపికైన జట్లు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఈనెల 11,12 తేదీలలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గోలేటి సర్పంచ్ పోటు సుమలత శ్రీధర్‌రెడ్డి పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థాయిలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షార్ప్‌స్టార్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చందర్, కుమ్మరి మలేష్, మంగ, వమేందర్, సీనియర్ క్రీడాకారులు పోటు శ్రీధర్‌రెడ్డి, నగేష్, గోపాల్, నవీన్, తిరుపతి, అరుణ్, క్రీడాకారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## బ్యాంకు సేవలపై అవగాహన

కౌటాల,ప్రభాతవార్త :



భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారి ఆదేశాల మేరకు కౌటాల తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌శాఖ ఆధ్వర్యంలో మేనేజర్ నరసింహస్వామి శుక్రవారం మండలంలోని వైగామ్ గ్రామంలో బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ బ్యాంక్స్ ఎవరు రుణాలు ఏఏ రకాలుగా ఉన్నాయో వాటి ఉపయోగం రుణాలను తిరిగి చెల్లించే పద్ధతులు తదితర విసయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రతీ ఒక్క ఖాతాదారుడు అప్రమత్తంగా ఉండాలని ఖాతాదారులు ఎవరైనా మోసాలకు గురి అయితే వెంటనే పోలీసులు లేదా బ్యాంక్ టోల్ ఫ్రీ నెంబర్‌ల గురించి వివరించారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి మళ్లీ రుణాలను పొంది అభివృద్ధి చెందాలని సూచించారు. అదే విధంగా ప్రతీ ఖాతాదారుడు భీమా చేసుకోవాలని అన్నారు. ఆయన వెంట ఫీల్డ్ అధికరి మనోహర్, సీఎస్పిలు ప్రకాష్, గజానంద్, పుండలిక్, బావాజీ, బాబురావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆర్థిక పునరావాస పథకం ద్వారా రుణాలు

ఆసిఫాబాద్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దివ్యాంగులు ఆర్థిక పునరావస పథకం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిణి సావిత్రి తెలిపారు. ఈ పథకం కింద అప్లై చేసుకోవడానికి సదరం సర్టిఫికెట్ 40శాతం అర్హత కలిగి, 21 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలలోపు దివ్యాంగులు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంత వాసులకు రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంత వాసులకు రూ. 2లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగిన దివ్యాంగులు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## వాయిదాపడ్డ మండల సర్వసభ్య సమావేశం

కౌటాల,ప్రభాతవార్త :

మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి కోరం రాకపోవడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించారు. మొత్తం 9 మంది సభ్యులకు గాను అధ్యక్షుడితో పాటు కన్నెపల్లి ఎంపిటిసి మాత్రమే హాజరు కావడంతో సమావేశాన్ని వాయిదా వేశారు. తదుపరి సమావేశం ఎప్పుడు అనేది త్వరలో తేదిని ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి డీసిఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య, తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఎంపిడిఓ నసురుల్లాఖాన్, మండలంలోని సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు.

## ఆధార్ అనుసంధానం 100 శాతం పూర్తి చేసిన మొట్ట మొదటి పోలింగ్ కేంద్రం కోనంపేట

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కలెక్టరేట్, ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఓటు హక్కులు ఒకేసారి వినియోగించుకునేందుకు భారత ఎన్నికల సంఘం, ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన ఓటర్ కార్డుకు ఆధార్ కార్డు అనుసంధానం ప్రక్రియ జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం పరిధిలోని కోనంపేట-212 పోలింగ్ కేంద్రం మొట్టమొదటిసారిగా 100శాతం పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సముదాయంలో గల కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధుసూదన్ నాయక్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్యామల దేవితో కలిసి కోనంపేట పోలింగ్ కేంద్రం బూత్ స్థాయి అధికారి కంకణాల సుమతిని శాలువాలతో సన్మానించి 10వేల రూపాయల బహుమానం, ప్రశంసాపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు పోలింగ్ కేంద్రాల పరిధిలో మాత్రమే 100 శాతం పూర్తి చేయడం జరిగిందని, వీటిలో జిల్లాలోని కోనంపేట పోలింగ్ కేంద్రం ఉండడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని పోలింగ్ కేంద్రాల పరిధిలో



అనుసంధాన ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిటి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో దళితులకు అన్యాయం

నస్పూర్, ప్రభాతవార్త



మున్సిపల్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో దళితులకు అన్యాయం జరు గుతుందని బిఎస్పి జిల్లా అధ్యక్షులు కాడాసి రవిందర్ తెలిపారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లా డుతూ కోర్టు కేసులు నడుస్తున్న భూములలో ఇండ్ల నిర్మాణానికి మున్సిపల్ అధికారులు ఏ విధంగా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. పలుమార్లు దళిత కుటుంబాలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. టిఎస్జీఓలకు దళిత కుటుంబాలకు సయోధ్య కుదుర్చడానికి ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి ప్రయత్నం చేస్తున్నాడని, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సయోధ్యకు దళిత కుటుంబాలు సిద్దంగా ఉన్నాయని తెలిపారు. సర్వేనెంబర్ 42లో రాత్రికి రాత్రి పనులు చేస్తూ, బోర్లు వేపినా అధికారులు అటు వైపు రాకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. కోర్టు కేసులో ఉన్న భూమిలో పనులు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం సరికదని, ఉన్నతాధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు సిరికొండ రమేష్, చెన్న సాగర్, మడిపెల్లి రాములు, గొడిసెల లవ కుమార్, మాడుగుల మధుకర్, శ్రావణ్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆర్థిక సాయం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం జనకాపూర్ గ్రామానికి చెందిన కందుల ప్రియాంకకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ యూనివర్సిటీ రాజేంద్ర నగర్, హైదరాబాద్‌లో బీఎస్సి హార్టికల్చర సీటు సంపాదించినందున బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రియాంకకు 20వేల రూపాయాల నగదును ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అందజేశారు. అంతేకాకుండా ప్రియాంక చదువుకు అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని హామీ ఇచ్చారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త



మండల కేంద్రంలో భారాస రాష్ట్ర ముఖ్యమంత్రి బారాస జాతీయ నేత అపర భగీంథుడు, జల దురంధుడు, రైతు బాంధవుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 69వ జన్మదిన వేడుకలు దండేపల్లి ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం దండేపల్లిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించి వృద్దులకు మహిళలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ మోటపలుకుల గురువయ్య, సహకార సంఘం అధ్యక్షులు కాసనగొట్టు లింగన్న, స్థానిక ఉపసర్పంచ్ గొట్ల భూమన్న, టౌన్ ప్రెసిడెంట్ గడిపల్లి సత్తయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు డాంక లక్ష్మణ్, బిఆర్ఎస్ నాయకులు జిడ్డుగ సురేష్, పిట్టల అశోక్, పత్తిపాక సంతోష్, ధమ్మ సృజన్, బండారి వెంకటేష్, బొమ్మెన మహేష్, దమ్మ సునీల్, గోల్ల రాయమల్లు, కందుల అశోక్, అక్కల రవీందర్, మిల్కూరి భీమన్న, మగ్గిడి శ్రీనివాస్, అల్లంల సంతోష్, తిరుపతి, నలమెల సుధీర్, అఖిల్, మురళి, హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన బాల్క ఫౌండేషన్

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో నివాసం ఉండే హేబినేజర్ పాల్ కొంత కాలంగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి రెండు కాళ్ల రెండు చేతులు పడిపోయి ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్న విషయం గమనించి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్టినరోజు సందర్భంగా చెన్నూరు నియోజకవర్గం ప్రభుత్వం విప్ ఎమ్మెల్యే బాల్కసుమన్ ఫౌండేషన్ ద్వారా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం కల, చైర్మన్ సాగర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సిరిపురం యాదయ్య జయంతి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక రాష్ట్రం కోసం అమరుడైన సిరిపురం యాదయ్య జయంతి సందర్భంగా శుక్రవారం రోజున ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సిరిపురం యాదయ్య ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణ మలిదశ ఉద్యమంలో 2010 ఫిబ్రవరి20న ఉస్మానియా యూనివర్సిటి ఎన్‌సీసీ గేట్ వద్ద తన ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకొని తెలంగాణ కోసం అమరుడయ్యాడని వారి ఆత్మకు శాంతి చేకురాలని మౌనం పాటించారు. ఆ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి, స్టీరింగ్ కమిటీ సభ్యులు సారంగపాణి, లక్ష్మణ్, మాజీ కోశాధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణలకు పెన్షన్ ఇవ్వాలి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

నాయిబ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్ ఈధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్బాడుతూ తెలంగాణలో కుల వృత్తినే నమ్ముకున్న గౌడ సోదరులకు ఎలాంటి పెన్షన్ కల్పిస్తున్నారో, ఏళ్ల తరబడి కుల వృత్తిని నమ్ముకొని జీవిస్తు వయస్సు పైబడిన నాయి బ్రాహ్మణులకు కూడా పెన్షన్ ఇవ్వాలని, కనీసం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని ఫెడరేషన్ ద్వారా నాయి బ్రాహ్మణులకు మంగలి షాపులకు రుణాలు మంజూరు చేయాలని, వారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సూత్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విజ్జిగిరి శ్రీనివాస్, సంఘం సీనియర్ నాయకులు శంకర్, రాజేశం, వేణు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## క్రాంతివీర్ లహుజీసాల్వేకు ఘన నివాళులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ సమీపంలో గల లహుజీ సాల్వే 142వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి వివిధ సంఘాల నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో ల హుజీ సాల్వే వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు వాసుదేవ్, లహుజీసాల్వే జిల్లా అధ్యక్షులు మధుకర్, స్వేరోజ్ రాష్ట్ర కార్యదర్శి పెంటపర్తి ఊశన్న, మాతంగ్ శక్తి సేన జిల్లా అధ్యక్షులు సాంబశివరావు, సూర్యకాంత్ పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని మేడిగూడ గ్రామంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను బోథ్ ఎమ్మెల్యే తనయుడు, బీఆర్ఎస్ యువ నాయకుడు కేఆర్ విశ్వజిత్‌నాయక్ ప్రారం భించారు. అంతకు ముందు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం కేసీఆర్ జన్మదినాన్ని పుంస్కరించుకొని మేడిగూడ గ్రామంలో యువకులు, నాయకులు కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణరెడ్డి, ఆత్మ చైర్మన్ రవీందర్, ఇచ్చోడ మండల నాయకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చం ద్రశేఖర్ రావు 69వ పుట్టినరోజు సందర్భంగా బెల్లంపల్లి కాంటా చౌరస్తాలో, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కేసిఆర్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో భాగంగా మరెన్నో ఉన్నత పదవులను అలంకరించాలిన కేసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ శ్వేత-శ్రీధర్, వైస్ చైర్మన్ సుదర్శన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీపీ గోమాస శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో ఘనంగా సీఎం కేసిఆర్ పుట్టిన రోజువేడుకలు

మందమర్రి, ప్రభాతవార్త



తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం కేసిఆర్ పుట్టిన రోజు వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా పార్టీ కార్యకర్తలు పుట్టిన రోజు వేడుకలను పండుగ వాతావరణాన్ని తలపించేలా మందమర్రి పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఉదయం వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు రక్తదాన శిబిరాలు అన్నదాన కార్యక్రమాలు పాఠశాలలో విద్యార్థులకు పండ్లు ఫలాల పంపిణీ ఇలా అనేక రకాల కార్యక్రమాలను కార్యకర్తలు నిర్వహించడం జరిగింది.

# కోరుకున్న భక్తులకు కొంగు బంగారం గుడిగుట్ట శివాలయం

### -శివరాత్రికి ముస్తాబు అవుతున్న శివాలయాలు

తిర్యాని,ప్రభాతవార్త:



తిర్యాని మండలంలోని గుడిగుట్ట శివాలయం కోరుకున్న భక్తులకు కొంగుబంగారం అవుతుంది. గుడిపేట్ గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఎత్తైన కొండపై ఈ శివాలయం ఉంది. అప్పటి కాకతీయుల కాలంలో అప్పటి కళాకారులు భక్తులు ఈ శివాలయాన్ని నిర్మించి ఉంటారని మండల ప్రజలు చెప్పుకుంటూ ఉంటారు. కాగా అంతటి ఎత్తైన కొండపైన అరుదైన రీతిలో ఈ దేవాలయాన్ని నిర్మించడం అనాటి చారిత్రక శిల్పకళా వైభవానికి అద్దం పడుతోంది. భృగు మహర్షి శాపం కారణంగా శివుడికి ఏ దేవాలయంలో లింగాకారం తప్ప విగ్రహమనేది లేదు. కాని ఈ దేవాలయంలో సాక్షాత్తు అవతారమూర్తిగా శూలాయుధుడై మలిచిన శివుడి విగ్రహం ఉండడం ఈ దేవాలయం ప్రత్యేకత. అలాగే ఈ దేవాలయం కొండ క్రింద మూడు వాగులు కలిసి పొంగిపొర్లుతుండడంతో వీటికి త్రివేణి సంగమం అని నామకరణం చేశారు. అలాగే ఈ దేవాలయానికి సంగమేశ్వర స్వామి ఆలయం అని నామకరణం చేశారు. కాగా ఇక్కడ ఇంకో ప్రత్యేకత ఏమిటంటే అంతటి ఎత్తైన కొండపైన ఈ దేవాలయానికి కొంత దూరంలో కేవలం ఒక మీటరు లోతున్న గుంతలో రాళ్ళపైనే నీరు ఎల్లప్పుడు ఉండడం విశేషం. ఈ దేవాలయాన్ని దర్శించి మొక్కులు చెల్లించుకుంటే ఏ కోరికలు అయిన తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ దేవాలయం ప్రతి శివరాత్రికి ముస్తాబు అవుతుంది. ఆలయ కమిటి ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంతో పాటు గిరిజన సాంప్రదాయ బద్దంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే మండల స్థాయి క్రీడాపోటీలను నిర్వహిస్తారు. అలాగే శనివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ దేవాలయంతో పాటు మోహిందా రాంశంకర్ ఆలయం, చెలిమెల మహలక్ష్మి ఆలయం, బుగ్గ రామన్న ఆలయంతో పాటు కేరిగూడ రాంశంకర్ ఆలయాలు ముస్తాబు అవుతున్నాయి. శివరాత్రి సందర్భంగా ఆయా ఆలయకమిటీల ఆధ్వర్యంలో జాతర ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు మండల ప్రజలే కాకుండా ఆసిఫాబాద్, లింగాపూర్, దేవాపూర్, తదితర మండలాల ప్రజలు వచ్చి ఆయా ఆలయాలను దర్శించుకుని మొక్కులను చెల్లించుకుంటారు.

# నేడు శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవములు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌స్కిల్ కాలనీలో గల శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో ఈనెల 18న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటి ఆధ్వర్యంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షులు కట్ట ప్రసాద్‌రావు, ప్రధాన కార్యదర్శి డివివి సత్యనారాయణ, కోశాధికారి డి. రాంబాబు తెలిపారు. ఈనెల 18 శనివారం రోజున ఉదయం 4.45 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దపంతుల చేతుల మీదుగా రుద్రాభిషేకం, ఎదుర్కోలు, సాయంత్రం 6.10 గంటలకు అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి కళ్యాణం, కళ్యాణం అనంతరం స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు అనంతరం భోజన ప్రసాద వితరణ ఉంటుందన్నారు. రాత్రి వివిధ భజన బృందాలచే జాగరణ, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు పూసాల మహేశ్వర శాస్త్రి బృందంచే పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ ఉత్సవ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కరుణా కటాక్షములు పొందాలని వారు కోరారు. మహా శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని శ్రీ



లక్ష్మినరాయణ స్వామి దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలకరించారు.

# ఈస్‌గాం జాతర ఏర్పాట్లను పరిశీలన

### ప్రత్యేక పూజలు చేసిన జిల్లా జడ్పి వైస్ చైర్మన్, జిల్లా ఎస్పి

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివ మల్లన్న స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న జాతర ఏర్పాట్లను శుక్రవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన జిల్లా ఎస్పి,జిల్లా జడ్పి వైస్



చైర్మన్‌లకు దేవస్థానం తరపున పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం సన్నిధిలో దేవా లయ కమిటి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి,జిల్లా జడ్పి వైస్‌చైర్మన్,కాగజ్‌నగర్ రూరల్‌సీఐలను శాలువాతో సన్మానించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం తీసుకోవాల్సిన చర్యలు, దర్శనం నిమిత్తం ఏర్పాటు చేసిన బారికేడ్లు,పార్కింగ్ స్థలం, తాత్కాలికి బస్టాండ్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. వారి వెంట కాగజ నగర్‌రూరల్ సీఐ నాగరాజు, ఈస్‌గాం ఎస్ఐ జగదీష్, ఆలయ కార్యనిర్వహాణ అధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా ఉన్నారు.

# డిజిటల్ లావాదేవీలపై అవగాహన

పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త :



మండలంలోని ఎల్కపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆవరణలో మేనేజర్ రాజేశ్వర్‌రావు ఆధ్వ ర్యంలో బ్యాంకు ఖాతాదారులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ తీసుకున్న రుణా లను సకాలంలో చెల్లించి తిరిగి రుణాలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న ప్రమాద భీమా పథకాలు ప్రతీ ఇంటికి ఉండాలని పేర్కొన్నారు. నియంత్రత సంస్థల నుండి రుణాలను తీసుకోవాలని అవసరాల నిమిత్తం మాత్రమే బ్యాంకులో అప్పు చేయాలని లేకపోతే చేయకూడదని సూచించారు. అదే విధంగా తప్పనిసరిగా పొదుపును అలవర్చుకోవాలని అన్నారు. మొబైల్ బ్యాంకింగ్ ఏటీఎం వాడడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ అధికారి రవికుమార్, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షర్యాతపై అవగాహన

దహెగాం,ప్రభాతవార్త :



మండలంలోని బాబాపూర్ గ్రామంలో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ దహెగాంశాఖ మేనేజర్ నవీన్‌కుమార్ గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఆర్‌బిఐ ద్వారా ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి నెలలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ అకౌంట్స్, పొదుపు అంబుడ్స్‌మాన్ బ్యాంకులో తెలుసుకోవాలని సామాజిక రక్షణ పథకాలు చేసుకోవాలని, ఆన్‌లైన్ మోసాల పట్ల అందరూ జాగ్రత్త ఉండాని అన్నారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్‌లు ఎల్లంకి రాజబాబు, రౌతు శేఖర్‌లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఆదివాసీ గూడెం అభివృద్ధి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఆదివాసీ గూడాలను అభివృద్ది పర్చే విధంగా ముందుకు సాగుతామని టీపీసీసీ సభ్యులు డాక్టర్ వన్నెల అశోక్ అన్నారు. శుక్రవారం తలమడుగు మండలంలోని ఝరి,పున్నగూడ, తొక్కిగూడ, శేకుగూడ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్షద్, మోహన్, విఠల్, వెంకన్న, గంగారాం, వామన్‌రెడ్డి, గ్రామపటేల్ పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కలలను సహకారం చేసేలా యువత ముందుకెళ్లాలి

### -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తల్లిదండ్రుల కలలను సాకారం చేసేలా యువత కష్టపడి జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఎమ్మెల్యే జోగురామన్న సూచించారు. టెలికాం ఇండస్ట్రీలోని పలు కంపెనీలలో ఉద్యోగాల భర్తీ కోసం గురువారం ఇంటర్వ్యూలను నిర్వహించగా, ఇందులో ఎంపికైన వారికి ఎమ్మెల్యే నియామక పత్రాలను అందజేశారు. పట్టణంలోని టీటీడీసీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. ఇందులో 260 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, డీఆర్‌డీఏ కిషన్, ఆయా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకులో చోరీకి యత్నం

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :



చింతలమానేపల్లి మండలంలోని రవీంద్రనర్-1 గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకులో గురువారం రాత్రి చోరికి యత్నం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు వెనుక భాగంలోని గోడకు రంద్రం చేసి బ్యాంకులోపలికి వెళ్లి దొంగతనం చేయడానికి ప్రయత్నం చేశారు. శుక్రవారం ఉదయం బ్యాంకు సమయంలో మేనేజర్ అధికారులతో కలిసి లోపలికి వెళ్లగా వస్తువులు చిందరవందరగా పడి ఉండి లాకర్ గ్యాస్‌కటర్‌తో కట్‌చేసి గోడకు రంధ్రం ఉండడం గమనించిన మేనేజర్ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, డీఎస్పి కరుణాకర్, స్థానిక ఎస్ఐ విజయ్‌కుమార్‌తో అక్కడికి చేరుకున్నారు. అనంతరం చోరికి ప్రయత్నించిన తీరు, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గోడకు కన్నం వేసి నేరుగా బ్యాంకులోకి చొరవడ్డ నిందితులు లాకర్‌ను ఓపెన్‌చేసేందుకు గ్యాస్ కటర్‌ను ఉపయోగించారని అయినా లాకర్ ఓపెన్‌కాకపోవడంతో విఫలయత్నం చెందిన దొంగలు బ్యాంకులో ఉన్న సీసీ కెమెరాలు, డివీఆర్ డిస్కలను, ఇతర వస్తువులను తీసుకెళ్లినట్లు గుర్తించారు. నగదుగాని, బంగారం గాని చోరికి గురికాలేదని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి నిందితులను త్వరలోనే పట్టుకున్నామని ఎస్పి తెలిపారు. వీరి వెంట సీఐ బుద్దె స్వామి, ఎస్ఐలు రమేష్, వెంకటేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రాజన్న భక్తులకు హెలికాప్టర్ సేవలు

**వేములవాడ, ప్రభాతవార్త :** మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ రాజన్న క్షేత్రానికి వచ్చే భక్తులకు ప్రభుత్వం హెలికాప్టర్ సేవలు ప్రవేశపెట్టింది. గత సంవత్సరం మాదిరిగానే ఈసారి హెలికాప్టర్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. రేపటి నుంచి నాలుగు రోజుల పాటు ఈ సేవలు భక్తులు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసింది. శనివారం ఉదయం 10.30 గంటలకు హెలికాప్టర్ సేవలను అధికారులు ప్రారంభించనున్నారు. గుడి చెరువు వద్ద హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. హెలికాప్టర్ ద్వారా మధ్యమానేరు, నాంపల్లి గుట్ట, వేములవాడ పుణ్యక్షేత్రం వీక్షించవచ్చు. ఒక్కో ప్రయాణికుడికి 7 నిమిషాలకు రూ.3 వేలు, పదిహేను నిమిషాలకు రూ.5,500 ప్రయాణ చార్జీలు నిర్ణయించారు. వేములవాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే వారికి ఒక్కో ప్రయాణికుడికి రూ.12,500 చార్జీలు వసూలు చస్తున్నారు. రాను, పోను రూ.25 వేలు చార్జీలు వసూలు చేస్తారు. హైదరాబాద్ వెళ్లాలంటే ఆరుగురు ప్రయాణీకులు తప్పనిసరిగా ఉంటేనే హెలికాప్టర్‌లో తీసుకెళ్తారు. కాగా హెలికాప్టర్‌లో ప్రయాణించే వారికి దర్శనం, భోజన సౌకర్యాలు ఉండవని అధికారులు తెలిపారు.




# దేశ రాజకీయాల్లో కేసీఆర్ తిరుగులేని నేతగా ఎదగాలి

- టీ సీనియర్ సిటిజన్స్,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్
- జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు
- 17 మంది తెలంగాణ ఉద్యమకారులకు సన్మానాలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో సిఎం కెసిఆర్ నిలిచిపోయారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నేతాజీ వృత్తి విద్యా కాలేజిలో ముఖ్యమంత్రి కెసిఆర్ 69వ జన్మ దినోత్సవ వేడుకలు తెలంగాణ పెన్షనర్స్, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బరాజన్న, మార్కండేయ గుడుల్లో పూజలు చేశారు. అనంతర 1969, తొలిదశ, మలిదశ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమాల్లో జైలు పాలయిన జిల్లాలోని ఉద్యమకారులను హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, ఉద్యమ మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ 62 ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి ఎనిమిది ఏళ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామగా నిలిచిన సిఎం కెసిఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ రాజకీయాల్లో తిరుగులేని నేతగా నిలవాలని ఆకాంక్షించారు. జగిత్యాల జిల్లాలో ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, విద్యాసాగర్‌రావు, సుంకె రవిశంకర్, రమేష్ బాబు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌లు కెసిఆర్ అడుగుజాడల్లో జిల్లా, నియోజకవర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. దేశ్‌కి నేతగా మారిన కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో విజయం సాధిస్తారని సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ తరపున విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, అసోసియేషన్ గౌరవ సలహాదారు మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్, సీనియర్ సిటిజన్స్ జిలా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, సీనియర్ సిటిజన్స్ జిల్లా కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు, ఉపాధ్యాక్షులు పిసి హన్మంతరెడ్డి, ఎండి యాకూబ్, మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్‌రావు, కొయ్యడ సత్యనారాయణ, మెట్‌పల్లి అధ్యక్షుడు వొజ్జాల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు, ధర్మపురి అధ్యక్షుడు కండ్లె గంగాధర్, మల్యాల అధ్యక్షుడు ఎండి యాకూబ్, సినియర్ సిటిజన్స్, పెన్షనర్స్ నాయకులు మనోహర్‌రావు, నవ జీవన్ రావు, బద్రి నర్సయ్య, నారాయణ, విద్యాసాగర్, వనమాల సత్యనారాయణ, పురుషోత్తమ రావు, యాంసాని హనుమండ్లు, సైఫోద్దిన్, లక్ష్మినారాయణ, కాలగిరి గంగారెడ్డి, మానాల కిషన్, సతీష్‌రాజ్, పుప్పాల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పతకం సాధించిన తెలంగాణ మహిళా గ్రూప్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రలో ఈ నెల 16 నుంచి 19 వరకు జరుగుతున్న నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొన్న మహిళా గ్రూప్ బంగారు పతకం సాధించారు. 35 నుంచి 50 ఏళ్ల వయస్సు గల మహిళా గ్రూప్ విభాగంలో తెలంగాణ తరుపున పాల్గొన్న టి.మంజూల, కె.రాధా, జి.శివలీలా, బి.స్వరాజ్యలక్ష్మి, నలుగురు గ్రూప్‌గా 4 ఇన్‌టూ 100 మీటర్ల రిలే రన్ ఈవెంట్‌లో బంగారు పతకం సాధించారు. ఈ గ్రూప్‌లో పెద్దపల్లి జిలా రామగుండం యైటింక్లయిన్‌కాలనీకి చెందిన కాంటేవాడ రాధా పాల్గొని గెలుపొందగా, కురుక్షేత్రలోని ద్రోణాచార్య అథ్లెటిక్స్ స్టేడియంలో బంగారు పతకం, సర్టిఫికేట్‌లను నేషనల్ మాస్టర్స్ అసోసియేషన్ సభ్యురాలు దీప్తి జోషి అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్.ప్రభుకుమార్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కల్లెం మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కోశాధికారి లక్ష్మి పాల్గొన్నారు. కాగా కాంటె వాడ రాధ సింగరేణి ఆర్జీ 3 ఏరియా ఓసిపి 1 ఉద్యోగి బుగ్గాజీ సతీమణి. అలాగే ఈ బంగారు పతకం సాధించడం పట్ల పెద్దపల్లి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగజవెల్లి పురుషోత్తం, కల్లెం మహేందర్ హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



# మాతాశిశు ఆసుపత్రిని సందర్శించిన వైద్యవిదాన పరిషత్తు కమీషనర్

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** మంథని మాతాశిశు ఆసుపత్రిని శుక్రవారం వైద్యవిధాన పరిషత్తు కమీషనర్ అజయ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలువార్డులను పరిశృలించారు. అక్కడ ఉన్న పేషెంట్లతో మాట్లాడి ఆసుపత్రిలో వారికి అందుతున్న సేవలగురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతాశిశు ఆసుపత్రి, సామాజిక వైద్యశాలలో ప్రజలకు పూర్తిస్తాయిలో సేవలు అందించే విధంగా ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందన్నారు. అదేవిధంగా సిబ్బంది, వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం వైద్యసిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీదర్, కోఆర్డినేటర్ వాసుదేవరెడ్డి, మంథని ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



# 11 పోస్టులకు నియామకాల ప్రక్రియ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ పథకం కింద నూతనంగా ఏర్పడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్దపల్లిలో వివిధ 11 పోస్టుల నియామక ప్రక్రియ చేపడుతున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రెండు స్టాఫ్ నర్స్, ఒక ఫార్మాసిస్ట్, ఒక ల్యాబ్ టెక్నిషియన్, 5 ఎఎన్ఎం, ఒక డాటా ఎంట్రీ ఆపరేటర్ కమ్ అకౌంటెంట్, ఒక స్టాఫ్ సపోర్టింగ్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20 నుంచి 25లోపు డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ పెద్దపల్లి పేరున డిడి రూపేనా చెల్లించి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అదేవిధంగా జాతీయ ఆరోగ్య మిషన్ పథకం యొక్క రాష్ట్ర బాల స్వాస్థ్య కార్యక్రమం కింద ఎర్లీ ఇంటర్వేషన్ సెంటర్‌కు చెందిన వివిధ 12 పోస్టుల నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు. ఒక పిడియాట్రిషియన్, ఒక డెంటల్ మెడికల్ ఆఫీసర్, ఒక ఫిజియోథెంఫిస్ట్, ఒక అడియోలజిస్ట్, స్పీచ్ థెరపిస్ట్, ఒక సైకాలజిస్ట్, ఒక అప్తమెట్రిస్ట్, ఒక ఎర్లీ ఇంటర్వేన్షనిస్ట్ కమ్ స్పెషల్ ఎడ్యూకేటర్, ఒక డెంటల్ టెక్నిషియన్, ఒక డిఇఐసి మెనేజర్‌లను కాంట్రాక్ట్ ప్రతిపాదికన భర్తీ చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. వీరు కూడా బ్యాంక్‌లో డిడి రూపేనా చెల్లించి సమర్పించాలని సూచించారు.

## ప్రభుత్వ రంగ జట్టుకు ఎంపికైన

# సింగరేణి ఉద్యోగి

- అభినందించిన ఆర్జీ 2 జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** క్రికెట్‌లో సింగరేణి సంస్థ తరుపున కోల్ ఇండియా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ రంగ జట్టుకు సింగరేణి ఆర్జీ 2 వకీలుపల్లి గనికి చెందిన బదిలీ వర్కర్ శేశ్వంత్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ తన ఛాంబర్‌లో శేశ్వంత్ రెడ్డిని శుక్రవారం శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను సింగరేణి ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని అన్నారు. సింగరేణి సంస్థ పేరును దేశ వ్యాప్తంగా మారుమోగేలా ప్రతిభను కనబరచాలని శేశ్వంత్‌కు జిఎం సూచించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ బెక్కం రవి తదితరులున్నారు.

## దివ్యాంగులకు స్వయం ఉపాధి పథకాలకు

# ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** అర్హులైన దివ్యాంగుల స్వయం ఉపాధి, పునరావాసం కోసం తెలంగాణ ప్రభుత్వంచే వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఉపాధి, పునరావాస పథకం ప్రవేశ పెట్టబడిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు 2022-23 ఆర్థిక సంవత్సరానికి 20 యూనిట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ నెల 18 నుంచి 28 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించడం జరుగుతుందని, పూర్తి వివరాలను వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న దరఖాస్తుతోపాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సంబంధిత మండల పరిషత్ అధికారి లేక, మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో సమర్పించాలని, అర్హత గల వికలాంగులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9440852495, 9985699702కు సంప్రదించాలని సూచించారు.